అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 273 | 14-11-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు
- పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం
- 42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి

2వ పేజీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది.

## పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

- ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ
- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు.




వార్త 4లో



## జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల భవిష్యత్

- హోరాహోరీగా పోరాడిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి
- గెలుపుపై ఎవరి అంచనాలు వారివే
- ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం

2 లో..




జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం మరో 24 గంటల్లో తేలనుంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్, ఎలాగైనా జూబ్లీ హిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచేదెవరో శుక్రవారం తేలనుంది.

## హైదరాబాద్‌లో హై అలర్ట్

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు
- పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు

2 లో..





## ఢిల్లీలో మరోమారు పేలుడు శబ్దం

2

- ఉలిక్కిపడ్డ మహిపాల్‌పూర్ ప్రాంత ప్రజలు
- బస్సు టైర్ పేలినట్లు అధికారుల గుర్తింపు

## పెరుగుతున్న చలి తీవ్రత

- సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



2వ పేజీ

రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికి పోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు.



2




## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు.

## మంత్రి కొండా సురేఖ క్షమాపణలు



### పరువునష్టం కేసు ఉపసహరించుకున్న నాగార్జున

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావా కేసును ప్రముఖ సినీ హీరో నాగార్జున వెనక్కి తీసుకున్నారు. తమ కుటుంబంపై సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వేసిన పరువు నష్టం దావా కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడించారు. గతంలో నాగచైతన్య-సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 అక్టోబరు 2024న హైదరాబాద్ మీడియాతో మాట్లాడిన మంత్రి సురేఖ.. నాగచైతన్య-సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి.



## ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి
అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ఆదేశం

2



ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు.

# జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

### కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు

### పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం

### 42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407



పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

# ఢిల్లీలో మరోమారు పేలుడు శబ్దం

### ఉలిక్కిపడ్డ మహిపాల్‌పూర్ ప్రాంత ప్రజలు

### బస్సు టైర్ పేలినట్లు అధికారుల గుర్తింపు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఢిల్లీలో పేలుడు ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ఘటనతో ఢిల్లీ వాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భారీ కుట్రకు ఉగ్రవాదులు ప్లాన్ చేశారని తేలడంతో నగర వాసులు భయంతో వణికిపోతున్నారు. ఈ క్రమంలో ఎలాంటి పేలుడు శబ్దం వినిపించినా ఉలిక్కి పడుతున్నారు. తాజాగా ఢిల్లీలో తాజాగా భారీ శబ్దం కలకలం రేపింది. గురువారం ఉదయం ఢిల్లీలోని మహిపాల్‌పూర్ ప్రాంతంలో రాడిసన్ హోటల్ సమీపంలో పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. మరోసారి పేలుడు జరిగిందని ఆందోళన చెందారు. అయితే, అది పేలుడు కాదని అధికారులు తేల్చారు. ఆ శబ్దం బస్సు టైర్ పేలడం వల్ల వచ్చిందిగా తేల్చారు. ఢిల్లీ అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 'మహిపాల్‌పూర్ ప్రాంతంలో రాడిసన్ హోటల్ సమీపంలో భారీ శబ్దం వచ్చిందంటూ అగ్నిమాపక శాఖకు ఉదయం 9:18 గంటలకు ఫోన్ కాల్ వచ్చింది. అప్రమత్తమైన అధికారులు, సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, ఆ శబ్దం టైరు పేలడం వల్ల వచ్చింది. పేలుడు కాదు' అని తెలిపారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# హైదరాబాద్‌లో హై అలర్ట్

### సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు

### పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

భాగ్యనగరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో మెట్రో నగరాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది. బస్టాండ్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు , శంషాబాద్ ఎయిర్ పోర్టులలో విస్తృత తనిఖీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్‌లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మతపరమైన ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు జరుగుతున్నాయి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిటీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోటల్స్‌పై పోలీసులు నిఘా పెంచారు. ఇక.. దేశంలో ఎక్కడ, ఏ ప్రాంతంలో పేలుళ్లు జరిగినా వాటి మూలాలు హైదరాబాద్‌లో ఉండటం తీవ్ర కలకలం రేపుతున్న విషయం. ఎన్ఐఏ, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసులు రాష్ట్రంలో తనిఖీలు చేయగా.. అనుమానిత వ్యక్తులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల రాజేంద్రనగర్‌లో ఉగ్రవాద ఆరోపణలతో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌ను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. గత అర్ధరాత్రి సయ్యద్ ఇంట్లో సోదాలు జరిపిన గుజరాత్ పోలీసులు.. పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ÷ూగా... రెండు రోజుల క్రితం ఢిల్లీలో భారీ పేలుడు ఘటన దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద నిలిచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీ బ్లాస్ట్‌తో దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది.

# విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన

### వేలాదిమందికి ఉద్యోగావకాశాలు వస్తాయని వెల్లడి

**విశాఖపట్నం, అక్షరకలం ప్రతినిధి**

విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైర్రెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ ద్వారా 430మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.


# జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల భవిష్యత్

## హోరాహోరీగా పోరాడిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి

## గెలుపుపై ఎవరి అంచనాలు వారివే

## ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**




జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం మరో 24 గంటల్లో తేలనుంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్, ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచేదెవరో శుక్రవారం తేలనుంది. ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమాలో అధికార కాంగ్రెస్ ఉంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రాజకీయ పార్టీల భవిష్యత్ తేల్చనుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ , ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. బిజెపి కూడా గెలిచి తీరాలన్న పట్టుదలతో పోరాడింది. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. సాధారణంగా ఎక్కడైనా ఉప ఎన్నికలో భారీగా పోలింగ్ శాతం నమోదు అవుతుంటుంది. కానీ జూబ్లీహిల్స్‌లో మాత్రం ఒక్క శాతమే ఓటింగ్ పెరగడంతో.. గెలుపు ఎవరిని వరిస్తుందా అనేది తెలియని పరిస్థితి. తామే గెలుస్తామంటూ కాంగ్రెస్ పార్టీ, కాదు కాదు తామే గెలుస్తామంటూ బీఆర్ఎస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సర్వేలు అన్నీ తమ వైపే ఉన్నాయని కాంగ్రెస్ నేతలు చెబుతుండగా.. సైలెంట్ ఓటింగ్ జరిగిందని.. తద్వారా తమ విజయం ఖాయమని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. మొత్తంగా శుక్రవారం మధ్యాహ్నం తుది ఫలితం వెల్లడయ్యే వరకు ఉత్కంఠ తప్పని పరిస్థితి. ఇప్పటికే అధికారులు ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో లెక్కింపు ప్రారంభం కానుంది. పది రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉప ఎన్నికలో లక్షా 94 వేల 632 ఓట్లు పోలయ్యాయి. వీటిని పది రౌండ్లుగా 42 టేబుళ్లపై లెక్కింపు జరుపనున్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్, ఆ తర్వాత 103 హోం ఓటింగ్‌లను లెక్కించిన తర్వాత ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. సాధారణంగా 14 టేబుళ్లపై కౌంటింగ్ జరుగుతుంది. ఉప ఎన్నిక కావడం, ఉద్యోగులు అందుబాటులో ఉండడంతో ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేసి త్వరగా లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉదయం 8.45 గంటలకల్లా తొలి రౌండ్ ఫలితం వెల్లడి కానుంది. మధ్యాహ్నం ఒంటి గంటలోపే తుది ఫలితాన్ని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని మొత్తం 10 రౌండ్లుగా కొనసాగించ నున్నారు. ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించనున్నారు. ఎన్నికల బరిలో 58 అభ్యర్థులతో పాటు నోటాకు పోలైన ఓట్ల సంఖ్యను అధికారులు వెల్లడించనున్నారు. కాగా కౌంటింగ్ కేంద్రంలో పటిష్టమైన మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. దీనికితోడు సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, సాయుధ బలగాలతో 24గంటల పహారా ఉండనుంది. స్టేడియానికి 100 మీటర్ల మేరలో ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. ఎన్నిక ఏదైనా మా వైఖరిలో తేడా ఏమీ ఉండదని జూబ్లీహిల్స్ ఓటర్ మరోసారి నిరూపించారు. ప్రతిసారీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ 50 శాతానికి మించడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 47.49 శాతం పోలింగ్ నమోదు కాగా.. తాజాగా ఉప ఎన్నికలో 48.49 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక్కడ కేవలం ఒక్కశాతం మాత్రమే పోలింగ్ శాతం పెరగడం గమనార్హం. ఉప ఎన్నిక సమయానికి నియోజకవర్గంలో మొత్తం 4.01 లక్షల ఓటర్లు ఉండగా.. లక్షా 94వేల 631 మంది మాత్రమే ఓటుహక్కును వినియోగించుకున్నారు. కేవలం 48.49 శాతం పోలింగ్ మాత్రమే నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు బుధవారం అధికారికంగా ప్రకటించారు. 99,771 మంది పురుషులు ఓటు వేశారు. బస్తీల్లో ఉండే ఓటర్లు ఓటేసేందుకు ఆసక్తి చూపగా, అపార్ట్‌మెంట్లలో ఉన్న ఓటర్లు చాలావరకు ఓట్లు వేయనట్లు తెలుస్తోంది. మరోవైపు కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువత ఓటు వేసేందుకు ఉత్సాహం కనబర్చారు. అయితే పోలింగ్ శాతం తగ్గడానికి కారణాలు లేకపోలేదని విశ్లేషకుల అంచనా.. ప్రైవేట్ ఉద్యోగులకు సెలవులు లేకపోవడం, ఓటింగ్ శాతం పెంచడంలో అధికారుల ప్రచార లోపం, పోలింగ్ బూత్‌ల వరకు ఓటర్లను రప్పించడంలో రాజకీయ పార్టీలు విఫలం అయ్యాయనే ఆరోపణలున్నాయి.

# పెరుగుతున్న చలి తీవ్రత

### సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు

### అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

**హైదరాబాద్/ఆదిలాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్ళు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10–12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, చలి తీవ్రతతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. ఉదయం 9 గంటల వరకు కూడా పొగ మంచు కమ్ముకుంటోంది. ÷ూష్ట్రంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరించింది. రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉండటంతో అలర్ట్‌గా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. గర్భిణులు, ఐదేండ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని దవాఖానలను సందర్శించాలని కోరారు. అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే తక్షణమే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది. ఈ పరీక్షకు శుక్రవారం ( నోటిఫికేషన్ విడుదల చేస్తారు. శనివారం నుంచి నవంబర్ 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో తొలి విడత పరీక్షలు నిర్వహించి.. జులై 22న ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. రెండో విడత టెట్‌కు శనివారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలుకానుంది. -----------


# ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

### కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి

### అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ఆదేశం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వర్టంల్గ÷జ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, రాణిగంజ్, మిధానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ఎ÷–లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. పీఎం ఈ –డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన ఛార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.



# ఫరీదాబాద్ మాడ్యూల్‌లో మరో డాక్టర్

## కష్టంగా మారిన మృతుల గుర్తింపు ప్రక్రియ

న్యూఢిల్లీ,

ఫరీదాబాద్ మాడ్యూల్‌కు సంబంధించి మరో డాక్టర్‌ను భద్రతాధికారులు అరెస్టు చేశారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన కార్డియాలజిస్ట్ విద్యార్థి డాక్టర్ మహ్మద్ ఆరిఫ్‌ను కాన్పూరులో అదుపులోకి తీసుకున్నారు. ఇతడికి ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్‌తో దగ్గర సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ నిత్యం టచ్‌లో ఉండినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. మరోవైపు ఎర్రకోట ఘటనలో మరణించిన వారి, చావుబతుకుల మధ్య ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పడుతున్న క్షోభ హృదయవిదారకం. మృతుల శరీర భాగాలను గుర్తులు లేదా ఆభరణాలను బట్టి గుర్తించాల్సిన దుస్థితి ఏర్పడటం ఎంతటి విషాదం! ఇంతటి అమానుష కాండను ప్రపంచమంతా ముక్తకంఠంతో ఖండించింది. ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందే. గత పదేళ్లలో పుల్వామా, పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్మూకాశ్మీర్‌లో జరిగాయి. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా కేంద్రం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. మతపరమైన విభజన రగిలించడానికే ఉగ్రఘాతుకం జరిగిందని 'పహల్గాం' ఘటన రుజువు చేసింది. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా 2,900 కిలోల భారీ పేలుడు పదార్థాలను మూడు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకుని, ముగ్గురు వైద్యులుసహా ఎనిమిదిమందిని అరెస్టు చేసిన తరువాత రోజే ఢిల్లీలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఇటువంటి నెట్‌వర్క్‌లు వేళ్లూనుకోవడం ఆందోళనకరం. పేలుడు పదార్థాలు, ఉగ్రవాద స్థావరాల లోగుట్టును ఛేదించడం ప్రభుత్వ కర్తవ్యం. అందుకు ఎంతటి మూల్యమైనా చెల్లించాల్సిందే. హస్తినలో విస్ఫోటానికి ఆత్మాహుతి బాంబర్ కారణమని, అదే కారులో మరొకరు ఉన్నారని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఎత్తుగడలు, హిందూ మతంపై విద్వేషాన్ని వ్యాపింపజేసే వాతావరణం గత పదేళ్లలో బాగా పెరిగింది. విద్వేషం పెంచే ధోరణులను అడ్డుకోవాలి. రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోకుండా ఐక్యతేభారత్ బలమని చాటిచెప్పాలి. ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రమాదకరము, వినాశకరమైనది. ఉగ్రవాదంపై పోరాడటం అత్యవసరం. ఉగ్రవాదుల హత్యాకాండకూ, వారి విద్వేషపూరిత భావజాలానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రజలు కలసి రావాలి. అలాగే ఇస్లామిక్ ఉగ్రవాదం పట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండాలి.

# పేలిన కారులో ఉన్నది ఉమర్ నబీయే

## డిఎన్‌ఎతో పోల్చి చూసి గుర్తింపు

## పేలుడుకు ముందు అక్కడే తచ్చాడినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,

ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బాంబు పేలుడు సంభవించిన ఐ20 కారులో ఉన్నది డాక్టర్ ఉమర్ నబీ అని తేలింది. కారులో లభించిన నమూనాలతో అతని డీఎన్‌ఏ సరిపోలడంతో కారు నడిపింది నబీయేనని అధికారులు నిర్ధారణకు వచ్చారు.గత సోమవారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న అతను కూడా ప్రాణాలు కోల్పోయాడని అధికారులు అనుమానించారు. ఈ నేపథ్యంలో పుల్వామాలో ఉన్న అతని తల్లి నుంచి డీఎన్‌ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. కారు స్టీరింగ్, యాక్సిలరేటర్ మధ్య ఇరుక్కున్న కాలు నుంచి సేకరించి డీఎన్‌ఏను ఆమె డీఎన్‌ఏతో సరిపోల్చారు. దీంతో కారులో లభించిన డీఎన్‌ఏ ఉమర్ నబీదేనని తేలినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఏడాది జనవరిలో ఎర్ర కోట వద్ద డాక్టర్ ముజమ్మిల్ పలుసార్లు రెక్కీ నిర్వహించినట్లు వెల్లడైందని అధికారులు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నాడు ఎర్ర కోటపై దాడి చేసేందుకు భారీ కుట్ర జరిగిందని, అందులో భాగంగానే ఈ రెక్కీ జరిగిందని పోలీసులు తెలిపారు. అయితే ఆ సమయంలో అక్కడ



పటిష్టమైన పోలీసు పెట్రోలింగ్ ఉండడంతో వారి కుట్ర భగ్నమైందని చెప్పారు. బాబ్రీ మసీదు కూల్చివేత జరిగిన డిసెంబర్ 6న భారీ పేలుడుకు రెడ్ ఫోర్ట్ సమీపంలో పేలుడుకు గురైన కారును నడుపుతున్న డాక్టర్ ఉమర్ నబీ కుట్ర పన్నినట్లు బుధవారం అధికార వర్గాలు వెల్లడించాయి. అంతర్రాష్ట్ర వైట్ కాలర్ జైషే మొహమ్మద్ ఉగ్ర మాడ్యుల్‌తో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణపై అరెస్టయిన 8 మందిని పోలీసులు ప్రశ్నించగా ఈ సంచలన వివరాలు వెల్లడైనట్లు ఆ వర్గాలు చెప్పాయి. ఢిల్లీ బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. ఫరీదాబాద్ పరిధిలోని ధౌజ్ గ్రామంలో 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సంస్థ హర్యానా రాజధానికి కేవలం 30 కి.మీ దూరంలోనే ఉంది. వైట్ కాలర్ టెర్రర్ నెట్‌వర్క్‌కు, రాడికలైజ్డ్ నిపుణుల బృందం తలపెట్టిన ఒక మారణహోమానికి కేంద్ర బిందువుగా మారింది. పోలీసులు, ఇతర దర్యాప్తు బృందాలు పలువురు సిబ్బందిని ప్రశ్నించారు. డాక్టర్ ఉమర్ కాకుండా, ఉగ్ర దాడికి సహకరించారని అనుమానిస్తున్న, జైషే మహ్మద్‌తో సంబంధం ఉన్న అతని ఇద్దరు సహాయకులు డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహిన్ షాహిద్‌లు కూడా ఇదే విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. డాక్టర్ షకీల్‌ను అరెస్ట్ చేయడంతో తనను కూడా అరెస్ట్ చేస్తారన్న భయంతో ఉమర్ సోమవారం కారు బాంబు పేలుడుకు పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. డాక్టర్ షాహిన్ కారు నుంచి రైఫిళ్లు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆరుగురిని యూనివర్సిటీ నుంచి అరెస్ట్ చేశారు. పేలుడు అనంతరం మరో డాక్టర్ నిసర్-ఉల్-హసన్ పరారీలో ఉన్నాడు. హసన్ ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో మెడిసిన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా ఉన్నారు. దేశ ద్రోహ కార్యకలాపాలకు పాల్పడ్డాడన్న ఆరోపణపై ఆయనను శ్రీ మహారాజ హరి సింగ్ హాస్పిటల్ నుంచి జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ విధుల నుంచి తొలగించారు. అయితే ఇలాంటి రికార్డు ఉన్న వ్యక్తిని ఈ యూనివర్సిటీలో ఎలా నియమించారన్న విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



# ఉగ్రకుట్రకు కేరాఫ్ అల్ ఫలాహ్ వర్సిటీ

## విధ్వంస రచనకు రూమ్ నంబర్ 17 ఇక్కడి నుంచే ముష్కరుల పథకరచన

న్యూఢిల్లీ

ఢిల్లీ బాంబు పేలుడుఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. దర్యాప్తు అధికారులు వర్సిటీకి చేరుకొని ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో కీలక ఆధారాలు బయటపడ్డట్లు తెలుస్తోంది.మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబర్ భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ భవనంలోని 13వ నంబర్ గది కీలకంగా మారింది. ముజమ్మిల్‌కి చెందిన ఈ గది వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కు రహస్య సమావేశ కేంద్రంగా పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీ, సమీప రాష్ట్రాల్లో పేలుళ్లకు ఈ గది నుంచే కుట్ర చేసినట్లు తేలింది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ వేసినట్లుగా సమాచారం. ఈ గదిలో సోదాలు చేపట్టిన దర్యాప్తు అధికారులు కొన్ని కెమికల్స్‌తోపాటూ పెన్‌డ్రైవ్‌లు, పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. డైరీల్లో భారీ ఉగ్ర ప్లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.మొత్తం 32 వాహనాల్లో పేలుడు పదార్థాలను నింపాలని అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు పేర్కొన్నారు. మొత్తం 8 మంది అనుమానితులు సుమారు నాలుగు లొకేషన్లలో పేలుడుకు పాల్పడాలని భావించినట్లు తెలుస్తున్నది. పేలుడు పదార్థాలను కొనుగోలు చేసేందుకు వైట్‌కాలర్ డాక్టర్లు సుమారు 26 లక్షల నిధి సేకరించినట్లు తెలుస్తున్నది. అనుమానితులు డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఆ డబ్బును పోగు చేశారు. అయితే ఆపరేషన్స్ నిర్వహించేందుకు ఆ డబ్బును డాక్టర్ ఉమర్ వాడినట్లు తెలుస్తున్నది. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్, ఎర్రకోట పేలుడు ఘటనల్లో తీగ లాగే కొద్దీ భారీ ఉగ్ర కుట్ర



బయటపడుతోంది. వీరు దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో దాడులకు పన్నాగం పన్నినట్లు తెలిసింది. ఇందుకోసం 8 మంది సూసైడ్ బాంబర్లను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ కేసుల్లో నిందితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ డైరీల్లో భారీ ఉగ్ర ప్లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో ముజమ్మిల్‌కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్ర కుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ చేసినట్లు తెలిసింది. ఈ గదిలో పోలీసులు సోదాలు జరిపి కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇక, ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ఆ డైరీల్లో 25 మంది వ్యక్తుల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా జమ్మూకశ్మీర్, ఫరీదాబాద్‌కు చెందిన వారని గుర్తించారు. దీంతోపాటు నవంబరు 8 నుంచి 12 వరకు తేదీలను ప్రస్తావించినట్లు సమాచారం. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదీల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఈ ఉగ్ర కుట్రను అమలుచేసే బాధ్యతను ప్రధానంగా ఉమర్‌కు అప్పగించినట్లు సమాచారం. ఇందుకోసం నిందితులు దాదాపు రూ.20 లక్షల వరకు నిధులు సేకరించి ఆ మొత్తాన్ని ఉమర్‌కు ఇచ్చినట్లు దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. ఈ డబ్బును వినియోగించి 20 క్వింటాళ్లకు పైగా ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను గురుగ్రామ్, నూహ్ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించాయి. ఈ పదార్థాలను వినియోగించి వారు ఐఈడీ బాంబులను తయారుచేయాలని ప్లాన్ చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే, వీరి కుట్రలను పోలీసులు భగ్నం చేశారని దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి.

# బ్లాస్ట్‌కు ముందు మసీదుకు వెళ్లిన ఉమర్

## సిసి టివి కెమెరాల్లో దృశ్యాలు నమోదు

న్యూఢిల్లీ,

ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బ్లాస్ట్‌కు ముందు డాక్టర్ ఉమర్ నబీ ఓల్డ్ ఢిల్లీలోని ఓ మసీదును సందర్శించారు. తుర్క్‌మాన్‌గేట్ ఎదురుగా ఉన్న రాంలీలా మైదాన్ సమీపంలోని మసీదునుంచి ఉమర్ బయటకు వస్తున్న దృశ్యాలు అక్కడే ఉన్న నిఘా కెమెరాలో నిక్షిప్తమై ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో అతడు మసీదును సందర్శించినట్లు తెలుస్తోంది. దాదాపు 10 నిమిషాలపాటూ అక్కడే ఉన్నాడు. ఆ తర్వాత ఎర్రకోటవైపు వెళ్లినట్లుగా సమాచారం. బాంబు పేలుడు సంభవించిన ఐ20 కారులో ఉన్నది డాక్టర్ ఉమర్ నబీ అని తేలింది. కారులో లభించిన నమూనాలతో అతని డీఎన్‌ఏ సరిపోలడంతో కారు నడిపింది నబీయేనని అధికారులు నిర్ధారణకు వచ్చారు. పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న అతను కూడా ప్రాణాలు కోల్పోయాడని అధికారులు అనుమానించారు. ఈ నేపథ్యంలో పుల్వామాలో ఉన్న అతని తల్లి నుంచి డీఎన్‌ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. కారు స్టీరింగ్, యాక్సిలరేటర్ మధ్య ఇరుక్కున్న కాలు నుంచి సేకరించి డీఎన్‌ఏను ఆమె డీఎన్‌ఏతో సరిపోల్చారు. దీంతో కారులో లభించిన డీఎన్‌ఏ ఉమర్ నబీదేనని తేలినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.

# మూడో కారు కోసం దర్యాప్తు ముమ్మరం

## ఎరుపు రంగు ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారు స్వాధీనం

## కారు నడిపిన వ్యక్తి ఫహీమ్ అరెస్ట్

న్యూఢిల్లీ,

ఢిల్లీ పేలుడు కేసులో తాజాగా మరో అరెస్ట్ చోటు చేసుకుంది. పేలుడు కేసులో ప్రధాన అనుమానితుడైన డాక్టర్ ఉమర్ ఉన్ నబీకి సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న డీఎల్10సీకే0458 అనే ఎరుపు రంగు ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. హర్యానాలోని ఖండవలి గ్రామంలో బుధవారం కనుగొన్నారు. అయితే, ఆ కారును అక్కడ పార్క్ చేసిన వ్యక్తిని ఫరీదాబాద్ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. అతడిని ఫహీమ్‌గా గుర్తించారు. ఈ మేరకు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా తెలిసింది. మరోవైపు ఎర్రకోట వద్ద పేలుడుతో సంబంధం ఉన్న మూడో కారు కోసం దర్యాప్తు సంస్థలు వేట కొనసాగిస్తున్నాయి. సోమవారం సాయంత్రం తెలుపు రంగు హుందయ్ ఐ20 కారుతో డాక్టర్ ఉమర్ నబీ ఆత్మాహుతి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఉగ్రకుట్ర కోసం మూడు కార్లు వాడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు ఎరుపు రంగు ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును ఫరీదాబాద్‌లో గుర్తించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మూడో కారు మారుతీ బ్రీజా కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. ఆ కారు ఆచూకీ చిక్కడం లేదు. నిందితులు ఆ మూడో కారును తప్పించుకోవడం కోసం వాడాలని భావించి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. దర్యాప్తు సంస్థలకు చెందిన బృందాలు ఆ కారు కోసం వేట కొనసాగిస్తున్నాయి. మారుతీ బ్రీజా కారును గుర్తించేందుకు ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంతో పాటు సమీప రాష్ట్రాల్లోనూ పోలీసులు వెతుకుతున్నారు.

# ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు

## అల్‌ఖైదాతో సంబంధం ఉన్న బంగ్లాదేశీయుల గుర్తింపు

న్యూఢిల్లీ,

జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం ఐదు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించింది. అల్ ఖైదా గుజరాత్ ఉగ్రవాద కుట్రలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల ప్రమేయం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఐదురాష్ట్రాల్లోని దాదాపు పది చోట్ల ఎన్ఐఏ తనిఖీలు నిర్వహించింది. పశ్చిమ బెంగాల్, త్రిపుర, మేఘాలయ, హర్యానా, గుజరాత్‌లలో అనుమానితులు, వారి సహచరులకు సంబంధించిన స్థలాల్లో ఎన్ఐఏ బృందాలు సోదాలు చేసినట్లుగా ఎన్ఐఏ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ కేసు 2023లో నమోదైంది. నలుగురు బంగ్లాదేశ్ జాతీయులు మొహమ్మద్ సోజిబ్ మియాన్, మున్నా ఖలీద్ అన్సారీ, అజ్రుల్ ఇస్లాం, అబ్దుల్ లతీఫ్ పేర్లు ఇందులో ఉన్నాయి. నిందితులు ఫేక్ ఐడీలను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు. వారికి నిషేధిత అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో సంబంధం కలిగి ఉన్నట్లుగా గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని అల్-ఖైదా కార్యకర్తలకు నిధులు సేకరించడం, బదిలీ చేసినట్లుగా తేలింది. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు. ఎన్ఐఏ నవంబర్ 10, 2023న అహ్మదాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. గతంలో మహారాష్ట్ర యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ నిషేధిత ఉగ్రవాద సంస్థలు అల్-ఖైదా, భారత ఉపఖండంలోని అల్-ఖైదాతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ పుణెకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేసింది. ఏటీఎస్ థానేకు చెందిన ఓ ఉపాధ్యాయుడిని ప్రశ్నించింది. అక్టోబర్ 27న ఏటీఎస్ 37 ఏళ్ల జుబైర్ హంగర్గేకర్‌ను అరెస్టు చేసింది. అతను నిషేధిత సంస్థలతో సంబంధం కలిగి ఉన్నాడని, రాడికలైజేషన్ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని ఆరోపణలున్నాయి. దర్యాప్తులో ఏటీఎస్ అతని పాత్రతో పాటు పాకిస్తానీ కాంటాక్ట్ నంబర్‌ను గుర్తించారు.

# ఎర్రకోట వద్ద ఎగిరిపడ్డ చేయి గుర్తింపు

## దాదాపు 300 మీటర్ల దూరంలో లభ్యం

## ఛిద్రమైన దేహాల గుర్తింపులో ఫోరెన్సిక్ విభాగం

న్యూఢిల్లీ,

దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటన పలు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఘటనాస్థలంలో భయానక దృశ్యాలు ప్రతి ఒక్కరినీ కలచివేస్తున్నాయి. ఆ పేలుడు తీవ్రతకు మృతదేహాలు ఛిద్రమై మాంసపు ముద్దలు కొన్ని వందల మీటర్ల దూరంలో ఎగిరిపడ్డాయి. తాజాగా లజపతిరాయ్ మార్కెట్‌లోని ఓ దుకాణంపై తెగిపడిన చేయిని దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎర్రకోట కారిడార్‌కు ఎదురుగా ఉన్న ఈ దుకాణం.. పేలుడు జరిగిన ప్రాంతానికి దాదాపు 300 మీటర్ల దూరంలో ఉంది. ఈ దుకాణం పైకప్పుపై మోచేతి కింది భాగం వరకు ఉన్న చేయిని ఫోరెన్సిక్ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. డీఎన్‌ఏ పరీక్షలతో ఈ శరీర భాగం మృతుల్లో ఎవరిదో గుర్తించనున్నారు.

ఇక, ఈ పేలుడులో మృతిచెందిన వారి శరీరాలకు పోస్ట్‌మార్టం నిర్వహించారు. చాలా మృతదేహాలపై బలంగా దెబ్బలు తగిలిన గాయాలున్నట్లు గుర్తించారు. పేలుడు తీవ్రతకు వారు ఎగిరి సమీపంలోని గోడకు లేదా నేలపై బలంగా పడిపోయి ఉంటారని ఫోరెన్సిక్ అధికారులు అనుమానిస్తున్నారు. ఇక, మృతుల్లో చాలామందికి ఊపిరితిత్తులు, చెవులు, ఉదరభాగం తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించింది.

ఈ ఘటనకు హైగ్రేడ్ పేలుడు పదార్థాలను వినియోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలం నుంచి దాదాపు 40 నమూనాలను సేకరించారు. వీటిల్లో బు÷-లలెట్లు, రెండు వేర్వేరు రకాల పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. అందులో ఒకటి అమ్మోనియం నైట్రేట్‌ను పోలినట్లుగా ఉందన్నారు. రెండోది దీనికంటే శక్తిమంతమైనది అయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. సోమవారం సాయంత్రం 6.50 గంటల ప్రాంతంలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో మృతుల సంఖ్య 13కు పెరిగినట్లు పోలీసులు తాజాగా వెల్లడించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఉగ్రమూకల ఏరివేత తక్షణ కర్తవ్యం !

**ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు.**

ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పుడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చి పోతున్నారనడానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకు న్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వవత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో



కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభ మయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో

కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి.అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పుడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్థంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్ధం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యం గా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ధి చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ధి చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విసయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.

## ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం

**పాట్నా,**

రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టొచ్చని భాజపా భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ విమర్శించారు. కతిహార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని తన ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకే అప్పగిస్తున్నారు. ఆయన కట్టా వంటి పదాలను ఉపయోగించి, ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించే దిశగా రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

## న్యూస్ పేపర్‌లో భోజనం వడ్డింపా

**మధ్యప్రదేశ్ ప్రభుత్వంపై రాహుల్ మండిపాటు**

**న్యూఢిల్లీ**

మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు న్యూస్‌పేపర్‌లో మధ్యాహ్న భోజనం వడ్డించినట్లు కనిపిస్తున్న దృశ్యాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ఇది చూసి తన హృదయం తల్లడిల్లిందన్నారు. ఇంత దయనీయ స్థితిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతు న్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డిస్తున్నట్లు తెలుసుకుని నా హృదయం ముక్కలైంది. ఈ పిల్లలపైనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు. అక్కడ అభివృద్ధి అంతా భ్రమే. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని అధికారంలోకి వస్తున్నారు. ఇటువంటి దుర్భర స్థితిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. శ్యోపుర్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఈ వీడియో తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారం కాస్త నెట్టింట వైరల్‌గా మారడంతో.. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సిబ్బంది సేవలను నిలిపివేశారు. నెటిజన్లు దీన్ని ఖండించారు. మధ్యాహ్న భోజనం అనేది పిల్లల హక్కు అని పేర్కొన్నారు. పోషకాహారం పేరిట అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారంటూ విమర్శించారు.

## హోటల్ మేనేజిమెంట్ అకాడమిలో మత్తు

**గంజా సేవించిన ఆరుగురు విద్యార్థుల అరెస్ట్**

**హైదరాబాద్**

డ్రగ్స్ మత్తులో యువత తమ జీవితాలను చిత్తు చేసుకుంటున్నాయి. డ్రగ్స్ ను పూర్తిగా రూపుమాపేందుకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకొచ్చి అమలు చేస్తున్నప్పటికీ అడ్డుకట్టపడడం లేదు. తాజాగా హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. బేగంపేట్ క్యులినరీ హోటల్ మేనేజ్‌మెంట్ అకాడమిలో డ్రగ్స్ కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించారు. ఆరుగురు విద్యార్థులు గంజా సేవించినట్లు పోలీసులు గుర్తించారు. ఆరు మంది విద్యార్థులకు డ్రగ్ టెస్టు నిర్వహించగా పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. ఈగల్, నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా విద్యార్థులకు పరీక్షలు చేశారు. పట్టుబడిన వారు చివరి సంవత్సరం చదువుతున్న హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులుగా గుర్తించారు. వారిని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి.. డి–అడిక్షన్ సెంటర్‌కు తరిలించినట్లు తెలిపారు. విద్యార్థుల స్నేహితుడే డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఆరబెట్టిన పత్తి మంటలకు ఆహుతి

**300 క్వింటాళ్ల పత్తి దగ్ధంతో రైతు లబోదిబో**

**సిద్దిపేట,**

ఇటీవలి వర్షాలతో పంటలరు కాపడుకున్న రైతుపై అగ్నిహోత్రుడు ఆగ్రహం చెందాడు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకొని 300 క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. ఈ ఘటన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. బెజ్జంకికి చెందిన రైతు బండి ఐలయ్య తన పది ఎకరాలతో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశాడు. కొద్దిరోజులుగా పత్తి తీత పనులు కొనసాగుతుండగా.. ఇంటికి తెచ్చిన పత్తిలో తడి ఆరేందుకు ఖాళీ స్థలంలో టార్పాలిన్లు వేసి ఆరబెట్టారు. మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని క్షణాల్లో పత్తి మొత్తం కాలి బూడిదైంది. రైతు ఐలయ్యతో పాటు కుమారులు రమేష్, అనిల్, ఇతర కుటుంబ సభ్యులు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. సుమారు 300 క్వింటాళ్ల మేర పత్తి కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. ఇన్ని రోజుల కష్టం బూడిద పాలు కావడంతో బోరున విలపించారు. ఘటనా స్థలాన్ని సిద్దిపేట పోలీసులు పరిశీలించారు.

## రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

**హైదరాబాద్,**

రాష్ట్ర వ్యాప్తంగా రహదారులకు మహర్దశ ప ట్టనుందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. వీటి నిర్మాణానికి సర్కార్ శ్రీకారం చుట్టింది. దాదాపు రూ.60,799 కోట్లతో రోడ్లను నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిధుల మంజూరు సర్కార్ ఆమోద ముద్ర వేసింది. రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని రికార్డుగా అభివర్ణించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో తెలంగాణ బహుళజాతి సంస్థల కేంద్రంగా మారబోతోందని తెలిపారు. హైదరాబాద్ ? విజయవాడ హైవే విస్తరణకు రూ.10,400 కోట్లు కేటాయించడం జరిగిందని... దీనిని ఎనిమిది లైన్లుగా మార్పు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి రూ.36,000 కోట్లు మంజూరు అయ్యిందని.. ఇది రాష్ట్రానికి గేమ్‌చేంజర్ ప్రాజెక్ట్ అని వెల్లడించారు. రహదారులు లేని గ్రామాల్లో కొత్త రోడ్లు, సింగిల్ రోడ్ల స్థానంలో డబుల్ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. హెచ్ఏఎమ్ ప్రాజెక్ట్ కోసం రూ. 11,399 కోట్లు కేటాయించడం జరిగిందని..
ఇందు కోసం త్వరలోనే టెండర్లను పిలువనున్నట్లు చెప్పారు. మన్ననూరు ? శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ 52 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి రూ. 8,000 కోట్లు కేటాయించడం జరిగిందని... అలాగే ఫ్యూచర్ సిటీ? అమరావతి–బందరు పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూ.20,000 కోట్లు కేటాయించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

## నడిరోడ్డుపై నటుకోళ్లు వదిలారు

**హన్మకొండ,**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో గమ్మత్తయిన సంఘటన చోటుచేసుకుంది. రెండు వేల నాటు కోళ్లను గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లారు. సిద్దిపేట–ఎల్కతుర్తి రహదారి వెంట పొలాల్లో వీటిని విడిచిపెట్టారు. దీంతో నాటు కోళ్లను తెచ్చుకోవడం కోసం జనం ఎగబడ్డారు. అందినకాడికి ఇళ్లకు తీసుకెళ్లారు. వీటితో బిర్యానీ వండుకుని ఎంజాయ్ చేశారు. అయితే ఇందులో ఏదైనా కుట్ర కోణం ఉందా అన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే.. ఇంత పెద్దఎత్తున నాటు కోళ్లను ఎవరు, ఎందుకు వదిలిపెట్టారో తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పలు కోళ్లను పశువైద్యాధికారిణి దీపిక వద్దకు తీసుకువెళ్లారు. కోళ్లకు ఎలాంటి వ్యాధి లక్షణాలు లేవని పశు వైద్యాధికారిణి తెలిపారు.

## తిరుమల క్షేత్రం లాగా కొండబిట్రగుంట దేవస్థానం అభివృద్ధి

**నెల్లూరు,**

దేవాదాయ శాఖ చట్టంలో త్వరలోనే మార్పులు వస్తాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లాలోని బోగోలు మండలం కొండబిట్రగుంటలో రూ.5.38కోట్లతో అభివృద్ధి పనులకి శ్రీకారం చుట్టారు. శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. కొండబిట్రగుంట దేవస్థానాన్ని రెండో తిరుమల క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. దాతల సహకారంతో ఇప్పటికే రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. కావలి నియోజకవర్గంలో దేవస్థానాల అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ద్వారా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ధూప, దీప, నైవేద్యాల కోసం 73 దేవస్థానాలకి నెలకి రూ.10వేల చొప్పున సహాయం అందజేస్తున్నామని స్పష్టం చేశారు. దాతలు దేవస్థానాలు నిర్మించేటప్పుడు దేవాదాయ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆదేశించారు. కొండబిట్రగుంట అభివృద్ధికి మంత్రి ఆనం నిధులు కేటాయించారు: ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కొండబిట్రగుంట అభివృద్ధికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిధులు కేటాయించారని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ధ్యాన మందిరానికి రూ.23లక్షలు, రథశాలకు ప్రత్యేక నిధుల మంజూరు చేశారని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## పంటనష్టాన్ని నమోదు చేశాం

**ప్రతీ గ్రామానికి వెళ్లి పంట నష్టం వివరాలు సేకరణ**

**వ్యవసాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**రాజమండ్రి,**

మొంథా తుఫాను వల్ల సంభవించిన పంట నష్టాన్ని నమోదు చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రతీ గ్రామానికి వెళ్లి పంట నష్టం తెలుసుకున్నామని వెల్లడించారు. వరికి హెక్టార్‌కు రూ. 17 వేల పరిహారం వైసీపీ తగ్గించిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో వరిపంటకు నష్టం రూ. 25 వేలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. శనివారం రాజమండ్రిలో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులతో మొంథా తుఫాను పంట నష్టానికి సంబంధించిన విషయాలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. అరటిపంటకు రూ. 35 వేలు నష్టపరిహారం ఇస్తున్నామని తెలిపారు. మొంథా తుఫాను వల్ల నష్టపోయిన ప్రతీ రైతుకు పరిహారం అందజేస్తామని భరోసా కల్పించారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశాలు ని అన్నారు. వైసీపీ హయాంలో రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం కొనుగోలు రూ.1600 కోట్లు బకాయి పెట్టారని ఆరోపించారు అచ్చెన్నాయుడు. తమ ప్రభుత్వంలో సహకార, వ్యవసాయ పరపతి సంఘాలను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. జగన్ హయాంలో పరపతి సంఘాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. సహకార, వ్యవసాయ పరపతి సంఘాల్లో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. సహకార, వ్యవసాయ పరపతి సంఘాలపై వైసీపీ పాలనలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ఏపీ శాసన సభలో ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## దాశరథిని బందించిన జైలును సందర్శించిన కవి బృందం

**నిజామాబాద్,**

నిజాబాద్‌లో కవి దాశరథిని బందించిన జైలును కవి బృందం సందర్శించింది. ఇక్కడ ఆనాటి జైలు జీవితం అనుభవించిన కవి దాశఃరథి గురించి తెలుసుకోవడం మరచిపోలేనిదని బృందం సభ్యులు అన్నారు. ప్రముఖ పద్య కవి, నాటక కర్త దూరవేటి మాట్లాడుతూ దాశరథిని బంధించిన జైలును సందర్శించడం తమ పూర్వజన్మ పుణ్యమన్నారు. ఇక్కడ అగ్నిధారలో కురిపించిన దాశరథి పద్యాలను గుర్తు చేసుకుంటూ పాడుకుంటూ పులకించిపోయారు. వికారాబాద్ కేంద్రంగా సాహిత్య వికాసానికై కృషి చేస్తున్న అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక రాష్ట్రస్థాయి కవి బృందం శనివారం నిజామాబాద్ ఖిల్లా జైలు, రఘునాథ ఆలయాన్ని సందర్శించింది. అంతకుముందు బాసర కవి యాత్ర జిల్లా కేంద్రానికి చేరుకుంది. అందులోని సుమారు 40 మంది కవులు ఖిల్లా రామాలయాన్ని సందర్శించారు. అక్కడ దాశరథిని బంధించి ఉన్న జైల్లోకి వెళ్లి.. వారిని దర్శించుకున్నారు.

## అమ్మాయిలపై కనక వర్షం..

తొలిసారి వన్డే ప్రపంచకప్ గెలుచుకొని సరికొత్త చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెటర్లపై కనక వర్షం కురుస్తోంది. దేశ రాజధానిలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన తర్వాత స్వస్థలాలకు చేరుకున్న ప్లేయర్లకు ఘన స్వాగతం లభించింది. ఆటగాళ్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నగదు ప్రోత్సాహకాల అందజేత కొనసాగుతోంది.ఇప్పటికే భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) రూ. 51 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్‌ను ప్రకటించింది. ఈ నజరానాకు అదనంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, క్రికెట్ అసోసియేషన్స్ భారీ క్యాష్ ప్రైజ్‌తో సత్కరిస్తున్నాయి. భారత మహిళా క్రికెట్ టీమ్‌లో మరే ప్లేయర్‌కు దక్కని జాక్ పాట్ లెఫ్టార్మ్ స్పిన్నర్, తెలుగు తేజం శ్రీచరణికి దక్కింది. శ్రీచరణికి గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, ఏసీఏ ప్రెసిడెంట్, ప్రతినిధులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. తన నివాసంలో కలిసిన శ్రీ చరణికి ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు వరాల జల్లు కురిపించారు.ఆటగాళ్ల సంతకాలతో కూడిన ప్రపంచకప్ ఫైనల్ జెర్సీని చంద్రబాబుకు శ్రీచరణికి అందజేసింది. ఆమె ఆటకు ఫిదా అయిన చంద్రబాబు.. రూ. 2.5 కోట్ల క్యాష్ ప్రైజ్‌తో పాటు కడపలో 1,000 చదరపు గజాల నివాస స్థలం, గ్రూప్–1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. భారత మహిళల జట్టులో ఏ ప్లేయర్‌కు కూడా ఈ స్థాయిలో రివార్డ్ లభించలేదు. తమ రాష్ట్రానికి చెందిన స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, రాధా యాదవ్‌లకు రూ. 2.25 కోట్ల చొప్పున నగదు బహుమతిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు. ఆయన స్వయంగా ప్లేయర్లను సత్కరించారు. తమ రాష్ట్రానికే చెందిన హెడ్ కోచ్ అమోల్ ముజుందార్‌కు రూ. 22.5 లక్షలు, బౌలింగ్ కోచ్ ఆవిష్కార్ సాల్వి, మాజీ దిగ్గజం డయానా ఎడుల్జీ, అనలిస్ట్ అనిరుద్ధ దేశ్ పాండే, అపర్ణ గంభీర్, మిహిర్ ఉపాధ్యాయ్, పూర్వ కాటే, మమత షిరురుల్లాలకు ఒక్కొక్కరికి రూ. 11 లక్షల చొప్పున బహుకరించారు.క్రాంతి గౌడ్‌కు మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. ఆమె తండ్రిపై ఉన్న పాత సస్పెన్షన్‌ను ఎత్తివేస్తామని హామీ ఇచ్చింది. కాంత్రి గౌడ్‌కు ప్రభుత్వంతో పాటు మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన దీప్తికి ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి యాబై లక్షలు నజరానా ప్రకటించింది.క్రాంతి గౌడ్‌కు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించగా.. స్నేహ్ రాణాకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం రూ.50 లక్షల నగదు బహుమతి ఇస్తామని తెలిపింది.కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, అమన్‌జోత్ కౌర్‌లకు పంజాబ్ క్రికెట్ అసోసియేషన్(పీసీఏ) రూ. 11 లక్షల నజరానా ప్రకటించింది. కానీ పంజాబ్ ప్రభుత్వం ఇప్పటి వరకు(శనివారం నాటికి) ఎలాంటి రివార్డ్స్ ప్రకటించలేదు. ఉమా ఛెత్రికి అస్సాం ప్రభుత్వం రూ. 10 లక్షల క్యాష్ ప్రైజ్‌ను బహుకరించింది.అరుంధతి రెడ్డి(తెలంగాణ), షెఫాలీ వర్మ (హర్యానా), దీప్తి శర్మ(ఉత్తరప్రదేశ్), రిచా ఘోష్(పశ్చిమ బెంగాల్), హర్లీన్ డియోల్(పంజాబ్)లకు ఇప్పటి వరకు(శనివారం నాటికి) ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి క్యాష్ రివార్డ్స్ ప్రకటించలేదు. కేవలం సత్కారాలతో సరిపెట్టారు. రిచా ఘోష్‌కు మాత్రం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ గోల్డెన్ బ్యాట్‌తో పాటు బాల్‌ను బహుమతిగా అందజేసింది.

## బంగ్లాదేశ్ మాజీ సెలెక్టర్ వల్లే కెరీర్ నాశనమైంది

బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ జహనారా ఆలమ్ సంచలన ఆరోపణలు చేసింది. బంగ్లాదేశ్ మాజీ సెలెక్టర్ మంజురుల్ ఇస్లాం తనను లైంగికంగా వేధించాడని ఆరోపించింది. ఆయన కోరిక తీర్చకపోవడంతోనే తన కెరీర్ నాశనమైందని చెప్పుకొచ్చింది. ఓ యూట్యూబ్ ఛానెల్ వేదికగా జహనారా ఆలమ్ చేసిన ఈ వ్యాఖ్యలు బంగ్లాదేశ్ క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టించింది.'బంగ్లాదేశ్ క్రికెటర్‌గా నేను ఒకసారి కాదు.. చాలా సార్లు అసభ్యకరమైన ప్రతిపాదనలు ఎదుర్కొన్నా. మేం జట్టులో ఉన్నప్పుడు చాలా విషయాల గురించి మాట్లాడలేం. నిరసన కూడా తెలియజేసే అవకాశం ఉండదు. బంగ్లాదేశ్ బోర్డులోని చాలామంది సీనియర్ అధికారుల మద్దతు కోరడానికి ప్రయత్నించాను.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ముంబై ఇండియన్స్‌తో రవీంద్ర జడేజా సీక్రెట్ డీల్..!

ఐపీఎల్‌లో సంజూ శాంసన్, రవీంద్ర జడేజా ప్రస్తుతం మారుమోగిపోతున్నాయి. ట్రేడింగ్‌కు బంధించి చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య చర్చలు జరుగుతుండడంతో ఎవరు ఏ టీమ్‌లోకి వెళతారని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. మొదట రవీంద్ర జడేజా కోసం మొదట సీఎస్‌కేను రాజస్థాన్ సంప్రదించగా.. కానీ చర్చలు ఫలించలేదు. అదే సమయంలో సంజూ శాంసన్ కోసం ఢిల్లీ కూడా ప్రయత్నించగా.. ఇవి కూడా విఫలమయ్యాయి. మొత్తానికి ఫైనల్‌గా సంజూ శాంసన్‌ను తీసుకునేందుకు చెన్నై ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. సీఎస్‌కే నుంచి రవీంద్ర జడేజాతోపాటు సామ్ కర్రాన్ లేదా మతిషా పతిరానాను తమకు ఇవ్వాలని రాజస్థాన్ కోరుతోంది. ఈ వారంలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది. రవీంద్ర జడేజా ఐపీఎల్‌లో మొదట రాజస్థాన్ రాయల్స్‌తోనే ఎంట్రీ ఇచ్చాడు. 2008 మొదట సీజన్‌లో షేన్ వార్న్ నాయకత్వంలో రాజస్థాన్ ఛాంపియన్‌గా నిలిచిన టీమ్‌లో రవీంద్ర జడేజా సభ్యుడిగా ఉన్నాడు. ఆ తరువాత సీజన్‌లోనూ రాజస్థాన్‌కు ఆడిన జడేజా.. ఆ తరువాత చేసిన ఓ తప్పుతో ఒక సీజన్ నిషేధానికి గురయ్యాడు. 2010లో జడేజా తన ఫ్రాంచైజీ రాజస్థాన్‌కు తెలియజేయకుండా ముంబై ఇండియన్స్‌కు మారడానికి ప్రయత్నించాడు. ముంబై ఫ్రాంచైజీతో చర్చలు జరపడంతో %ఖూా% గవర్నింగ్ కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఒక సీజన్ మొత్తానికి జడేజాపై వేటు వేసింది. ఆ సమయంలో ఐపీఎల్ ఛైర్మన్‌గా ఉన్న లలిత్ మోడీ మాట్లాడుతూ.. %ఖూా% గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన ఆటగాళ్ల మార్గదర్శకాలు చాలా ముఖ్యమైనవి అని.. ప్రతి ఆటగాడు తప్పకుండా పాటించాలని అన్నారు. జడేజా తన ఫ్రాంచైజీకి తెలియకుండా మరో టీమ్‌తో చర్చలు జరపడం నిబంధనలకు విరుద్ధమని.. అందుకే ఏడాది నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. దీంతో రవీంద్ర జడేజాను 2010లో రాజస్థాన్ రాయల్స్ టీమ్ నుంచి విడుదల చేసింది. ఆ తరువాత సీజన్‌లో రీఎంట్రీ ఇచ్చిన జడేజా.. కొచ్చి టస్కర్స్ కేరళ తరపున ఆడాడు. ఆ సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో 283 పరుగులు, ఎనిమిది వికెట్లతో మంచి ప్రదర్శన చేశాడు. 2012 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ టీమ్‌లో చేరాడు. ఆ వేలంలో అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో జడేజా ఒకటిగా నిలిచాడు. అప్పటి నుంచి సీఎస్‌కే జడేజా ప్రయాణం కొనసాగుతోంది. 2016, 2017లో రెండు సీజన్లు చెన్నై టీమ్‌పై నిషేధం విధించినప్పుడు.. సురేష్ రైనా నాయకత్వంలో గుజరాత్ లయన్స్ టీమ్‌కు జడేజా ప్రాతినిధ్యం వహించాడు. ఆ తరువాత మళ్లీ సీఎస్‌కే టీమ్‌కు తరుఫున ఆడాడు. చెన్నై ఐదు టైటిళ్లు గెలవగా.. మూడు టైటిళ్లను గెలవడంలో జడేజా కీలక పాత్ర పోషించాడు. 2023 ఫైనల్‌లో జడేజా ఇన్నింగ్స్ మరపురానిది. మోహిత్ శర్మ వేసిన చివరి ఓవర్‌లో జడేజా అద్భుతంగా ఆడి టీమ్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. 2022 సీజన్‌లో చెన్నైకు టీమ్‌కు కొన్ని మ్యాచ్‌లు కెప్టెన్‌గా వ్యవహరించినా.. సక్సెస్ కాలేకపోవడంతో ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

# డిసెంబర్ 17నుండి ఐపీఎల్ మినీవేలం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మినీ-వేలం తేదీ, వేదిక గురించి కీలక అప్‌డేట్ వెలువడింది. సాధారణంగా డిసెంబర్ నెలలో జరిగే ఈ వేలానికి సంబంధించి, అధికారికంగా తేదీలు ఖరారు కానప్పటికీ, కీలకమైన నివేదికలు వేలం ఎప్పుడు, ఎక్కడ జరగనుందో స్పష్టం చేస్తున్నాయి. ఐపీఎల్ మినీ-వేలం 2026 ను డిసెంబర్ 17 లేదా 18 తేదీల్లో నిర్వహించడానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు నివేదిస్తున్నాయి. మెగా-వేలం జరిగిన తర్వాత (2025 సీజన్‌కు మెగా-వేలం జరిగింది), ఆ తరువాతి సీజన్‌కు (2026) సాధారణంగా మినీ-వేలం నిర్వహిస్తారు. ఈ వేలంలో ఫ్రాంచైజీలు తమ పర్స్‌లో మిగిలిన డబ్బుతో పాటు, విడుదల చేసిన ఆటగాళ్ల ఖర్చును జోడించుకుని వేలంలో పాల్గొంటాయి. డిసెంబర్ మధ్యలో ఈ ఈవెంట్‌ను నిర్వహించడం అనేది ప్రతీ ఏటా జరిగే ప్రక్రియలో భాగమే. ఐపీఎల్ వేలం చరిత్రలో ఒక ముఖ్యమైన మార్పుగా, 2026 మినీ-వేలాన్ని దుబాయ్‌లో నిర్వహించడానికి బీసీసీఐ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. గతంలో కూడా ఐపీఎల్ వేలాన్ని ఒకసారి విదేశంలో నిర్వహించారు. దుబాయ్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రం కావడంతో, అన్ని ఫ్రాంచైజీల యజమానులు, ముఖ్యంగా విదేశీ యజమానులు, మేనేజ్‌మెంట్ బృందాలు సులభంగా వేలంలో పాల్గొనేందుకు ఇది అనుకూలమైన వేదిక. ఈ ఈవెంట్‌కు మరింత అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో ఐపీఎల్ వేలాన్ని బెంగళూరు, జైపూర్, కోల్‌కతా, మరియు కొచ్చి వంటి భారతీయ నగరాల్లో నిర్వహించారు. దుబాయ్‌లో వేలాన్ని నిర్వహించడం ఐపీఎల్ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలవనుంది. ఈ తేదీ, వేదికపై తుది నిర్ణయం బీసీసీఐ ద్వారా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. అయితే, సాధారణంగా మీడియా నివేదికలు సరైనవే అవుతుంటాయి. నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ మొదటి వారంలో బీసీసీఐ ఈ వివరాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. జట్లు ఇప్పటికే తమ రిటెన్షన్ జాబితాలను సిద్ధం చేసి, ఏ ఆటగాళ్లను వేలంలోకి పంపించాలో నిర్ణయించుకుంటున్న తరుణంలో, ఈ అప్‌డేట్ ఐపీఎల్ అభిమానులకు ఉత్సాహాన్నిస్తోంది.

# సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌కు భారత జట్టు ప్రకటన

బౌలింగ్ కూర్పుపై మేనేజ్‌మెంట్ తర్జనభర్జన

భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ నవంబర్ 14న ప్రారంభం కానుంది. అయితే, ఈ సిరీస్‌కు ముందు, భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్ ఎంపిక విషయంలో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్ట్‌కు కేవలం నాలుగు రోజుల ముందు, రిషబ్ పంత్ పునరాగమనం, ధ్రువ్ జురెల్ అద్భుతమైన ప్రదర్శన జట్టు కలయిక విషయంలో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్‌లను సందిగ్ధంలో పడేశాయి. రిషబ్ పంత్ తిరిగి రావడం ఇప్పటికే ముందే నిర్ణయించిన విషయం. వైస్ కెప్టెన్‌గా, ప్లేయింగ్ ఎలెవెన్‌లో అతని స్థానం ఖచ్చితంగా ఉందని భావించారు. అయితే, సమస్య పంత్ కాదు, కానీ ధ్రువ్ జురెల్, అతను అరంగేట్రం చేసినప్పటి నుంచి దాదాపు ప్రతి సందర్భంలోనూ అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. అతని స్థిరమైన ప్రదర్శనలు, ఇండియా ఏ తరపున అతను చేసిన ఇటీవలి సెంచరీతో ఈ ప్లేయర్‌ను విస్మరించడం కష్టతరం చేశాయి. ఇంగ్లాండ్‌లో పంత్ గాయం తర్వాత, జురెల్ జట్టులో స్థానం సంపాదించాడు. అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. అందువల్ల, అతన్ని ఇప్పుడు తొలగిస్తే, అది అతనికి అన్యాయం అవుతుంది. ఎందుకంటే అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. సాయి సుదర్శన్, నితీష్ కుమార్ రెడ్డి మధ్య కఠినమైన నిర్ణయం తీసుకోవడంలోనే పరిష్కారం ఉందని భారత మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డారు. యువ బ్యాట్స్‌మన్‌ను త్యాగం చేయాల్సిన అవసరం ఉన్నా, జురెల్‌కు భారత జట్టులో చోటు కల్పించాలి అని చోప్రా తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పుకొచ్చాడు. “ధృవ్ జురెల్, రిషబ్ పంత్ ఇద్దరూ జట్టులో ఉన్నారు. పంత్ వైస్ కెప్టెన్, అతను ఆడాలి. కానీ జురెల్ కూడా ఆడాలని నేను అనుకుంటున్నాను. ప్లేయింగ్ ఎలెవెన్‌లో అతనికి చోటు కల్పించాలి. “సాయి సుదర్శన్ నంబర్ 3 లో ఆడాలని నేను నమ్ముతున్నాను. మీరు ఇప్పటివరకు నితీష్ కుమార్ రెడ్డికి ముఖ్యమైన బౌలింగ్ పాత్ర ఇవ్వలేదు. కాబట్టి, మీరు అతన్ని వదిలివేసి ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇవ్వవచ్చు” అని ఆయన అన్నారు. చోప్రా అభిప్రాయం ఇటీవలి గణాంకాల ఆధారంగా ఉంది. ఈ సీజన్‌లో భారత జట్టు తరపున రెడ్-బాల్ క్రికెట్‌లో ధ్రువ్ జురెల్ బ్యాటింగ్ ప్రదర్శన ఆకట్టుకుంది. అక్టోబర్‌లో వెస్టిండీస్‌పై అతను 125 పరుగులు చేశాడు. దక్షిణాఫ్రికా ఏపై అజేయంగా 132లి పరుగులు చేశాడు. అతని దేశీయ రికార్డు కూడా అద్భుతమైనది.మరోవైపు, నితీష్ కుమార్ రెడ్డి ఏ తప్పు చేయలేదు. కానీ, జట్టు యాజమాన్యం, కెప్టెన్ అతన్ని సరిగ్గా ఉపయోగించుకోలేదు. గత టెస్ట్ సిరీస్‌లో, 21 ఏళ్ల అతను రెండు మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. అది ప్రభావం చూపడానికి సరిపోలేదు. అతని బ్యాటింగ్ కూడా జురెల్‌ను తొలగించాల్సినంత ప్రదర్శనను అందించలేదు.

తొలి టెస్టుకు భారత ప్రాబబుల్ ప్లేయింగ్ 11: శుభ్‌మన్ గిల్ (సి), ధృవ్ జురెల్, రవీంద్ర జడేజా, యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (డబ్ల్యుకె) (విసి), కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్.

# సన్ రైజర్స్‌లోకి రోహిత్ శర్మ..?

ఐపీఎల్ 2026 సందడి మరికొన్ని రోజుల్లో మొదలుకాబోతుంది. నవంబర్ 15లోపు అన్ని ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి సమర్పించాలి. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు.. ఇప్పుడు తమ టాప్ ప్లేయర్లను ఎక్స్ఛేంజ్ చేసుకోబోతున్నట్లు వస్తున్న వార్తలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత హై ప్రొఫైల్ ట్రేడ్ అవుతుందంటున్నారు క్రీడా నిపుణులు.ముంబై ఇండియన్స్ ప్లేయర్ రోహిత్ శర్మ హైదరాబాద్కు.. బదులుగా స్టార్ బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్ ముంబై ఇండియన్స్ కు మారబోతున్నట్లు నెట్టింట్లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటికైతే రెండు ఫ్రాంచైజీలు.. ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు. అయితే ఇదంతా ‘ఎక్స్’లో ఇండియన్ క్రికెట్ అనే అకౌంట్ నుండి వచ్చిన పోస్ట్‌తో మొదలైంది. రోహిత్ శర్మ ఆధ్వర్యంలో ముంబై ఇండియన్స్ ఐపీఎల్‌లో ఐదుసార్లు



టైటిల్స్‌ని గెలుచుకుంది. హిట్‌మ్యాన్ బ్యాటింగ్‌కు వెన్నెముక లాంటివాడు.. తనకున్న అనుభవంతో ఏ జట్టునైనా టాప్‌లో ఉంచుతాడు. రోహిత్ మరియు అభిషేక్ శర్మ కలిసి ఓపెనింగ్ చేస్తే ఐపీఎల్ రికార్డులు బద్దలవుతాయని చాలా మంది క్రికెట్ ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ముంబై ఫ్యాన్స్ మాత్రం.. రోహిత్ శర్మ హైదరాబాద్ కి వెళ్తే అది తమకు పెద్ద నష్టమని బాధపడుతున్నారు. అయితే ట్రావిస్ హెడ్ కూడా చాలా దూకుడుగా



ఆడగల సమర్ధుడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన హెడ్.. హైదరాబాద్ తరపున కూడా గత సీజన్‌లో బలమైన ప్రదర్శన ఇచ్చాడు. ఇక ఈ ఒప్పందం జరిగితే ట్రావిస్ హెడ్ ముంబై తదుపరి కెప్టెన్ కావొచ్చని కొంతమంది అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ట్రేడ్ చేస్తే రోహిత్ శర్మ అనుభవం, అభిషేక్ శర్మ దూకుడు కలిపి బలమైన ఓపెనింగ్ లైనప్‌ను తయారు చేసుకోవచ్చని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే ఐపీఎల్ అభిమానులు డిసెంబర్ మినీ వేలం మరియు ట్రేడ్ విండో ప్రకటనల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఎక్స్ఛేంజ్ పుకార్లు నిజమవుతాయా లేదా కేవలం ఊహాలేనా అనేది త్వరలోనే తెలియనుంది. ఐపీఎల్ 2026కి ముందు ఈ డ్రామా అభిమానుల్ని మరింత ఆకట్టుకుంటోంది.

# సౌతాఫ్రికా వరల్డ్ రికార్డ్!

సౌతాఫ్రికా ఏ జట్టు వరల్డ్? రికార్డ్ సృష్టించింది. భారత్ ఏతో తాజాగా జరిగిన నాలుగు రోజుల అనధికార టెస్టులో సఫారీ జట్టు ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్?లో 416 పరుగుల టార్గెట్?తో బరిలోకి దిగిన బవూమా సేన 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలోనే భారత్ 44 రోజుల కిందట క్రియేట్ చేసిన రికార్డును సౌతాఫ్రికా బద్దలు కొట్టింది.నవంబర్ 06న బెంగళూరు వేదికగా సౌతాఫ్రికా ఏ- భారత్ ఏ జట్ల మధ్య రెండో అనధికార టెస్టు మ్యాచ్ ప్రారంభం అయ్యింది. ఈ మ్యాచ్?లో భారత్ ఏ రెండు ఇన్నింగ్స్?ల్లో వరుసగా (225- 10, 382- 7%ు%) స్కోర్లు నమోదు చేసింది. ఇక సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్?లో 221 రన్స్?కే ఆలౌట్ అయ్యింది. అయితే 416 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా పుంజుకుంది. నిలకడగా ఆడిన సౌతాఫ్రికా బ్యాటర్లు ఏకంగా ఐదుగురు అర్ధ శతకాలు నమోదు చేశారు.ఓపెనర్లు జోర్డన్ హెర్మన్ (91 పరుగులు), లెసిగో సెనోక్?వానే (77 పరుగులు) మంచి ఆరంభం ఇవ్వగా, హంజా (77 పరుగులు), టెంబ బవూమా (59 పరుగులు), కానోర్ (52 పరుగులు) రాణించారు. దీంతో లక్ష్యాన్ని సౌతాఫ్రికా 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ క్రమంలోనే సౌతాఫ్రికా రికార్డు క్రియేట్ చేసింది.ఈ ఛేదనతో బవూమ సేన భారత్ రికార్డ్?ను బ్రేక్ చేసింది. ‘ఏ’ జట్ల టెస్టు మ్యాచ్?ల్లో నాలుగో ఇన్నింగ్స్?లో ఛేజ్ చేసిన అత్యధిక లక్ష్యం ఇదే కావడం విశేషం. ఇదివరకు ఈ రికార్డు భారత్ ఏ జట్టుపై ఉండేది. 44 రోజుల కిందటే ఆస్ట్రేలియా ఏ జట్టుపై భారత్ ఏ ఈ ఘనత సాధించింది. 413 పరుగుల టార్గెట్?ను విజయవంతంగా ఛేదించి ఈ రికార్డ్ కొట్టింది. 44 రోజుల్లోనే ఈ రికార్డును సౌతాఫ్రికా బ్రేక్ చేసింది. కాగా, ఈ రెండు జట్ల మధ్య జరిగిన తొలి అనధికార టెస్టులో భారత్ ఏ నెగ్గింది. 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# కోహ్లీలాగా రోహిత్ శర్మ 600 రన్స్ చేయలేదు

## టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్

ఐపీఎల్? ప్రారంభానికి ఇంకా నాలుగైదు నెలల సమయం ఉన్నా ఇప్పట్నుంచే చర్చ మొదలైంది. ప్లేయర్ల ట్రేడింగ్, రిటెన్షన్, మినీ వేలం అంటూ సోషల్ మీడియాలో చర్చంతా ఐపీఎల్? గురించే నడుస్తోంది. ఏయే ప్లేయర్లు ట్రేడ్ అవుతారు? ఏయే జట్లలో ఎలాంటి మార్పులు ఉంటాయో అనేది పక్కనపెడిదే, తాజాగా టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మపై కీలక కామెంట్స్ చేశాడు.600- 700 పరుగులు కొట్టలేదు!18ఏళ్ల ఐపీఎల్? చరిత్రలో



రోహిత్ శర్మ ఏ సీజన్?లోనూ 600ం పరుగులు చేయలేదని కైఫ్ తన యూట్యూబ్? ఛానెల్?లో అన్నాడు. ఐపీఎల్?లో అతడి కెప్టెన్సీకి, అనుభవానికి మార్కులు ఇవ్వొచ్చు. కానీ, విరాట్ కోహ్లీలాగా బ్యాటర్?గా మాత్రం పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదని అన్నాడు. అయితే ప్రస్తుతం రోహిత్ ఫుల్ ఫిట్?గా ఉన్నాడని, అందుకే రానున్న సీజన్?లో మాత్రం రోహిత్ సత్తా చాటడానికే ప్రయత్నిస్తాడని తెలిపాడు.‘ఐపీఎల్?లో రోహిత్ శర్మ ఎప్పుడు కూడా 700- 800 పరుగులు బాదలేదు. అయితే ఐపీఎల్?లో తన అనుభవానికి, కెప్టెన్సీకి మాత్రం ఫుల్ మార్కులు ఇవ్వొచ్చు. కానీ, విరాట్ లేదా ఇతర బ్యాటర్లతో పోలిస్తే మాత్రం అతడు 600ం రన్స్? చేయలేదు. ఒక సీజన్?లో కేవలం ఒకట్రెండు మ్యాచ్?ల్లో రాణించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకుంటాడు. రానున్న ఐపీఎల్ సీజన్ రోహిత్?కు ఓ పరీక్ష వంటిది. అయితే ఈసారి సత్తా చాటే ఛాన్స్ ఉంది. ఇప్పుడు రోహిత్ పరుగులు సాధించాలన్న ఆకలితో ఉన్నాడు. అందుకు తగ్గట్లే బరువు తగ్గి ఫిట్?గా కనిపిస్తున్నాడు. ఈసారి పక్కా 600ం రన్స్? చేయాలని భావిస్తుంటాడు’ అని కైఫ్ పేర్కొన్నాడు.కాగా, 2008 నుంచి రోహిత్ ప్రతీ ఐపీఎల్? సీజన్?లో పాల్గొన్నాడు. ఇప్పటిదాకా 267 ఇన్నింగ్స్?ల్లో 7046 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 47 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రోహిత్ 2013లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆ సీజన్?లో 19 మ్యాచ్?ల్లో 538 రన్స్ చేశాడు. అతడి ఐపీఎల్ కెరీర్?లో ఎక్కువ పరుగులు నమోదు చేసింది ఆ సీజన్?లోనే. ఆ తర్వాత ఎప్పుడు కూడా 500 మార్క్ అందుకోలేదు.అలాగే ముంబయి ఇండియన్స్ జట్టుకు పేసర్ జస్ప్రీత్ బుమ్రానే కీలకం అని అన్నాడు. అతడు లేకపోతే జట్టు ఇబ్బంది పడుతుందని, బుమ్రా లేని లోటు 2025 ఐపీఎల్?లో స్పష్టంగా కనిపించిందని తెలిపాడు. ‘బుమ్రా ఎన్ని మ్యాచ్?లు ఆడగలడు? అనేది ముంబయికి అతిపెద్ద సమస్య. అతడు అన్ని మ్యాచ్?లు ఆడితే అది వేరు. 2025 చూసినట్లైతే, సీజన్ ఆరంభంలో బుమ్రా లేడు. అప్పుడు జట్టు వరుస ఓటములు ఎదుర్కొంది. అతడు వచ్చిన తర్వాత మాత్రం వరుసగా ఆరేడు మ్యాచ్?ల్లో నెగ్గింది. తేడా స్పష్టంగా కనిపిస్తుంది. అతడు ముంబయికి అత్యంత కీలకమైన ఆటగాడు’ అని కైఫ్ వ్యాఖ్యానించాడు.కాగా, ఈ డిసెంబర్?లో దిల్లీ వేదికగా మినీ వేలం జరిగే అవకాశం ఉంది. అందుకు అన్ని ఫ్రాంచైజీలు రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల లిస్ట్?ను ప్రకటించాల్సి ఉంటుంది. అయితే ఈసారి మినీ వేలం కాబట్టి రిటైన్షన్?లో లిమిట్ ఉండదు. ఎంతమందినైనా జట్టులో అట్టిపెట్టుకోవచ్చు.

# హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ వదిలి బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలి

## మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు

భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా చరిత్ర సృష్టించింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి, తొలిసారిగా ఐసీసీ మహిళా వన్డే వరల్డ్ కప్ 2025 టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయాన్ని యావత్ దేశం సెలబ్రేట్ చేసుకుంటున్న తరుణంలో మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెర తీశాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇకపై కెప్టెన్సీ వదిలి తన బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐసీసీ మహిళా వన్డే ప్రపంచ కప్ 2025లో భారత్ విజయం సాధించిన తరువాత దేశమంతా ఆనందంలో మునిగి తేలుతోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా జట్టును అభినందించారు. ఈ ఉత్సవాల మధ్యే, భారత మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి చేసిన ఒక వ్యాఖ్య సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు కెప్టెన్సీని వదిలిపెట్టి, తన బ్యాటింగ్‌పై, ఫీల్డింగ్‌పై పూర్తిగా దృష్టి సారించాలని ఆమె సూచించారు. ఈ వ్యాఖ్యలు కొత్త చర్చకు దారి తీశాయి. శాంతా రంగస్వామి వ్యాఖ్యలపై మరో మాజీ భారత కెప్టెన్ అంజుమ్ చోప్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌డిటివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తన అభిప్రాయాన్ని బలంగా వెల్లడించారు. “ప్రతి ప్రపంచ కప్ తరువాత ఇలాంటి వ్యాఖ్యలు రావడం సాధారణమైపోయింది. గత నాలుగైదు టోర్నమెంట్లు చూడండి, జట్టు ఓడిపోయినప్పుడు హర్మన్‌ను తొలగించాలని అంటారు. జట్టు గెలిచినప్పుడు కూడా హర్మన్‌ను తొలగించాలని అంటున్నారు” అని అంజుమ్ చోప్రా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రస్తుతం టీమిండియా విజయాన్ని సెలబ్రేట్ చేసుకునే సమయం ఇది అని, ఇలాంటి మాటలతో ఆటగాళ్ల కష్టాన్ని విస్మరించకూడదని అంజుమ్ అన్నారు. అందుకే, ఈ సమయంలో తాను దీనిపై ఎటువంటి వ్యాఖ్య చేయదల్చుకోలేదని, ఎందుకంటే అది భారత విజయాన్ని పాడుచేస్తుంది అని ఆమె పేర్కొన్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్, అంజుమ్ చోప్రా మధ్య కేవలం సహచర క్రీడాకారిణి/సీనియర్ సంబంధం మాత్రమే కాదు, అంతకు మించి బలమైన అనుబంధం ఉంది. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా హర్మన్‌ప్రీత్ తన కెరీర్ తొలి రోజుల్లో అంజుమ్ ఇచ్చిన మద్దతును బహిరంగంగా గుర్తు చేసుకున్నారు.

# జూదంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి....- నలుగురు అరెస్ట్....



కొల్చారం,నవంబర్ 13 (అక్షర కలం):-

మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజశేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం ఆధారంగా గురువారం కొల్చారం మండలం యెనగండ్ల గ్రామ పరిధిలోని అమ్మోరు ఆలయం వెనుక జూదం ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను పట్టుకొని, వారివద్ద నుండి రూ.16,712/- నగదు, 4 మొబైల్ ఫోన్లు మరియు 52 ఆట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వస్తువులు మరియు పట్టుబడిన నలుగురు జూదగాళ్లను కొల్చారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. కష్టపడానిదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# జనవరిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలు

## అడహక్ కమిటీ కన్వీనర్ గా రాంచందర్

## అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండస్థలాలపై సర్కారుకు వినతులు..




హైదరాబాద్ అక్షర కలం

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభలను వచ్చే సంవత్సరం జనవరి చివరి వారంలో నిర్వహించాలని సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం(సర్వసభ్య సమావేశం) తీర్మానం చేసింది. మహాసభల నిర్వహణ కోసం సీనియర్ జర్నలిస్ట్ సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు పి.రాంచందర్ కన్వీనర్ గా నియమించింది. మరో 23 మందితో అడహక్ కమిటీని ఏర్పాటు చేసింది. గురువారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ పిల్లి రాంచందర్ అధ్యక్షతన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ, ఉపాధ్యక్షులు జి. మాణిక్ ప్రభు, తాటికొండ కృష్ణ, గుడిగ రఘు, బి. రాజశేఖర్, కార్యదర్శులు ఎస్కె సలీమ, ఈ చంద్రశేఖర్, బి. జగదీష్, కొప్పు నిరంజన్, బి. దయాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మణిమాల, విజయ, బీవీఎన్ పద్మరాజు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఫెడరేషన్ రాష్ట్ర ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, స్టేట్ కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్, అక్రిడిటేషన్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్లు, ఇండ్లస్థలాలు, హెల్త్‌కార్డుల విషయంలో త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించింది. మామిడి సోమయ్య, బండి విజయ్కుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితూడి బాపూరావు ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయడంతోపాటు సంఘం నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానాన్ని విస్తృతస్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. బహిష్కరణకు గురైన వారికి ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది. ఈ విషయాన్ని జర్నలిస్టులు, ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. ఏకపక్షంగా సోమయ్య వేసిన జిల్లా కమిటీలను రద్దు చేస్తున్నట్టు విస్తృత కార్యవర్గం ప్రకటించింది.

# బీసీ ధర్మ పోరాట దీక్ష విజయవంతం ..బీసీ జేఏసీ

అక్షరకలం నల్గొండ టౌన్

నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అష్టాంగ ఆందోళనలు కార్యక్రమాలలో భాగంగా గురువారం నల్లగొండలో నాగార్జున కళాశాల వద్ద ఉదయం 10 గంటలకు చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట ప్రారంభించబడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నల్లగొండ బీసీ జేఏసీ చైర్మన్ రామరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకొని రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని, అందుకొరకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి దాన్ని ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. రాష్ట్రంలో ఎన్నికైన బిజెపి ఎంపీలు బాధ్యత తీసుకొని 42 శాతం రిజర్వేషన్ల అమలు కొరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వాటికి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత వారి పైన ఉన్నదని ఆ దిశగా వారి ప్రయత్నించాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్ నేలపట్ల సత్యనారాయణ, తండు సైదులు గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్, పిల్లి రామరాజు యాదవ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ కేశ బోయిన శంకర్ ముదిరాజ్,బీసీ జేఏసీ కో చైర్మన్ లు. కాసోజు విశ్వనాథం, నకిరేకంటి కాశయ్య గౌడ్, చిక్కుళ్ళ రాములు, , జివాది ఇంద్రయ్య, పసుపులేటి



సీతారాములు, గోకి కార్ శంకర్, వాడపల్లి సాయిబాబా, బీసీ జేఏసీ ఆర్గనైజర్స్ వెంకటేశ్వర్లు, నల్ల సోమ మల్లన్న, సొల్లేటి రమేష్, నాగులపల్లి శ్యాంసుందర్, గంజి బిక్షమయ్య నేత, జెల్లా ఆదినారాయణ, కుడదల ఎల్లం రాజు, నల్ల మధు యాదవ్, చాగంటి రాములు, సింగారం మల్లయ్య ముదిరాజ్, బీసీ జేఏసీ గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ, కొల్లోజు సత్యనారాయణ, గుంటోజు గోవర్ధన చారి తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ

వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ

అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం

ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం

హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు

ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి



హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు




ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా,




సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ లను గుర్తించాలి

## రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో బారికేడ్లు, స్టడ్స్ లైట్స్, రేడియం స్టికర్స్ ఏర్పాటు చేయాలి -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

సూర్యాపేట అక్షర కలం

జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ రోడ్ల మీద ప్రమాదాలు జరగకుండా భద్రత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పి కే. నరసింహ తో కలిసి జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా భద్రతా వైఫల్యం, రోడ్లు సరిగా లేకపోవడం వలన జరుగుతున్నాయని మోపెడ్, పెద్ద వాహనాలు మాత్రమే ఎక్కువగా ప్రమాదానికి గురవుతున్నాయని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులు వారం రోజుల లో ప్రమాదాలు ఎక్కువగా ఎక్కడ జరుగుతున్నాయో గుర్తించి మరమ్మత్తులు చేయించాలని గుంటలు ఉంటున్న చోట కాంక్రీట్ వేయించాలని, ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి రేడియం స్టిక్కర్లు, స్టడ్స్ లైట్స్, బారికేడ్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ పరిధిలో మున్సిపాలిటీ కమిషనర్లు వారికి సంబంధించిన అంతర్గత రోడ్డు తనిఖీ చేసి వర్షానికి పాడైపోయిన రోడ్లను మరమ్మత్తులు చేయించాలని అలాగే నేషనల్ హైవే అథారిటీ వారు నేషనల్ హైవే ల మీద ప్రమాదాలు జరిగే చోట, సర్వీస్ రోడ్ల వెంట సూచిక బోర్డులు, డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని అలాగే జిల్లాలో నేషనల్ హైవే హైవేలో 22 చోట్ల ముందు జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ వారికి కలెక్టర్ సూచించారు. తదుపరి జిల్లా ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడడానికి పోలీస్ డిపార్ట్మెంట్ ఎల్లవేళలా పనిచేస్తుందని 2025 సంవత్సరంలో మరణాల రేటు 16% శాతానికి తగ్గించ




గలిగామని ప్రస్తుతం 43 బ్లాక్ స్పాట్స్ గుర్తించి 43 విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని ఇట్టి కమిటీ ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే పోలీసువారికి 108 వాహనానికి సమాచారం అందించి ప్రజల ప్రాణాలను ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి మాధవి, డిపిఓ యాదగిరి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, నేషనల్ హైవే అధికారి రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్

శుక్రవారం,
14 నవంబర్ 2025

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినవచ్చేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

## కార్తీక వనభోజనాలు ......







నల్లగొండ అక్షర కలం

మదర్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తిక వనభోజనాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సభ్యులంతా ఉత్సాహంగా ఆడిపాడారు. మదర్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకురాలు గోలి రజిత రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ పట్టణంలోని రాజీవ్ పార్క్ లో కార్తీక వనభోజనాలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఉత్సాహంగా గడిపారు. అనంతరం సామూహిక వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూరెడ్డి సరస్వతి, శికిలంబట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షుడు గోలి భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కస్తూరి రాజు నాయుడు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గుమ్మడవెల్లి శ్రీదేవి, కోశాధికారి సుంకం విద్యాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమల్ల ప్రకాష్ గుప్తా, ఉపాధ్యక్షులు కస్తూరి లక్ష్మి, మెండే శేఖర్ యాదవ్, అసోసియేట్ ప్రెసిడెంట్ మన్నెం సైదులు యాదవ్, పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్, బాలమణి, స్రవంతి, గుమ్మడవెల్లి శ్రీనివాసులు, దేవుని పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

### 15 నెలల పాటు విచారించిన కమిషన్

### కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరలు విచారణ

### 115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్

**హైదరాబాద్,**

: కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ-(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## డ్రగ్స్, మత్తు పదార్థాల ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు

### డ్రగ్స్ నిర్మూలించేందుకు అన్ని శాఖలు కృషి చేయాలి. పాఠశాలలో, కాలేజీలలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.




సూర్యాపేట అక్షర కలం

సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డ్రగ్స్ నార్కోటిక్ పై జిల్లా ఎస్పి కే. నరసింహ తో కలిసి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల విద్యార్థుల జీవితాలు ఎలా పాడవుతున్నాయో తెలియజేసేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, మెడికల్ షాపులలో డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టాలని, ఎక్సైజ్ అధికారులు గుడుంబా, సారా, కల్తీ మద్యాన్ని నిర్మూలించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ,పోలీస్, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ ,వైద్యశాఖలు సమన్వయం తో పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్లలో,హాస్టల్స్ లో, కస్తూర్బా గాంధీ విద్యాలయం లలో తనిఖీ చేయాలని యాంటీ డ్రగ్స్ పై పాఠశాలలు, కళాశాలలు యూనివర్సిటీలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని శాఖలు సమన్వయంతో పెద్ద జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖలు సహకరించాలని, పోలీస్ శాఖ ఎక్కడ కార్యక్రమాలు నిర్వహించిన మత్తు పదార్థాలు, డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, గంజాయి ,మత్తు పదార్థాలు లాంటి చెడు వ్యసనాలకి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పాఠశాలలు ,కాలేజీలలో నిఘా పెట్టాలని, అలాగే విద్యార్థులు,టీచర్లతో ఆంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేయించాలని, ఇటీవల కాలంలో మత్తు పదార్థాలు ఈ- సిగరెట్స్, చాక్లెట్స్, లిక్విడ్ రూపంలో,అలాగే అల్ప్రాజులుం టాబ్లెట్స్ రూపంలో,సరఫరా చేస్తున్నారని ఇటువంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీస్ శాఖ కు సమాచారం ఇచ్చే విధంగా అవగాహన కల్పిస్తున్నామని, నకిలీ లిక్కర్, నల్ల బెల్లం,పట్టిక,అల్ప్రాజులం టాబ్లెట్స్ లాంటివి ఉపయోగించటం వల్ల మనుషులు మరణించడానికి కారణాలు అవుతున్నాయని, అలాంటి వాటికి జిల్లాలో ఆస్కారం లేదని, మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోకుటకు పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఎస్పీ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్,డి ఆర్ డి ఏ పిడి వి.వి. అప్పారావు, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, డీఎస్పీ ప్రసన్నకుమార్, అబ్కారి సూపరింటెండెంట్ లక్ష్మా నాయక్,డి పి ఓ యాదగిరి,డ్రగ్ ఇన్స్ పెక్టర్ సురేందర్, ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్, విద్యాశాఖ కోఆర్డినేటర్ రాంబాబు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13:**

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ద్వారా 4వ బ్యాచ్ లో శిక్షణ పొందిన వారికి టాస్క్ మేనేజర్ సాయికుమార్ తో కలిసి ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు టాస్క్ ద్వారా వివిధ కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టాస్క్ 4వ బ్యాచ్ లో శిక్షణ పొందిన 35 మందిలో 30 మంది ఆర్యవర్తన్ కంపెనీలో ఈ - పబ్ ప్రోగ్రామర్లుగా ఎంపికయ్యారని తెలిపారు.



సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసంతో మాట్లాడవచ్చని, కష్టపడే తత్వం ఉండాలని తెలిపారు. ఉపాధిలో నూతన అంశాలను నేర్చుకుంటూ వాటిని అమలు చేస్తూ అభివృద్ధి చెందాలని, చిత్తశుద్ధితో పనిచేసే వారికి అవకాశాలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారులు, శిక్షకులు సుధీర్, పూజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం

# బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదు

## రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధిగా వ్యవహరించాలి

### బీసీల ధర్మ పోరాట దీక్ష

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13:



బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధించేవరకు పోరాటం ఆగదని, రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధిగా వ్యవహరించాలని బీసీ జేఏసీ నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్మపోరాట దీక్ష నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బీసీ జేఏసీ నాయకులకు బీసీ జేఏసీ జిల్లా కుల సంఘాల నాయకులు సంగెపు ఎల్లయ్య, వైద్య భాస్కర్, రాజేశం గౌడ్, పూల మాలలు వేసి, దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా కో-ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీసీ జేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు నిబంధనలకు అనుకూలంగా బీసీ రిజర్వేషన్లకు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జిఓ ను తీసుకు రాగా, కొంతమంది అగ్ర కుల నాయకులు బీసీల రిజర్వేషన్లను సహించలేక రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి, బీసీలకు రావలసిన రిజర్వేషన్లను అడ్డుకోవడం జరిగిందన్నారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లు రాకుండా పోవడం వల్ల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మపోరాట దీక్షను ప్రారంభించామన్నారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు బీసీల రిజర్వేషన్ల అమలు పైన చిత్తశుద్ధిగా వ్యవహరించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతు తెలుపుతూ, కేంద్రంలోని ఎన్డీఏ, బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చి, బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బీసీ ప్రజలు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, అఖిలపక్ష కమిటీని ఎన్డీఏ ప్రభుత్వం నడిపిస్తున్న బీసీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గరికి తీసుకుపోవాలని కోరారు. దశాబ్దాల కాలంగా జరుగుతున్న బీసీ రిజర్వేషన్ పోరాటం తుది దశకు చేరిందని, ఈ పోరాటాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని, లేనిపక్షంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ప్రజలందరి చేత తెలంగాణ ఉద్యమ తరహాలో ఉద్యమాలను చేయడానికి బీసీ జేఏసీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఎలాంటి పోరాటాలు హుటాహుటిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేసిన బిజెపి ప్రభుత్వం, ఎన్నో ఏండ్లగా రాజ్యాంగబద్ధంగా మేమెంతో మాకంతా అంటూ, రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, ఉద్యమాలు చేసిన బీసీ ఉద్యమాలను పాలక ప్రభుత్వాలు గుర్తించకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు కొండిల్ల శ్రీనివాస్, కర్రే లచ్చన్న, కట్కోజుల రమణ, యాదబోయిన రాజన్న యాదవ్, సంగెపు ఎల్లన్న, వైద్య భాస్కర్, దేవసాని నాగరాజు, దుర్గం రాజేశం గౌడ్, ముదరపు శేఖర్, మడ్డి వేణుగోపాల్, జాడ క్రాంతి కుమార్, ఎండి ఖాసీమ్, బీసీ నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికై మన వంతు కృషి చేయాలి- ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ




మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 13 అక్షర కలం ప్రతినిధి:-

ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బొగ్గు నాణ్యత వారోత్సవాల కార్యక్రమం గురువారం నవంబర్ నుండి బుధవారం నవంబర్ 2025 వరకు జరుగు బొగ్గు నాణ్యత వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి గురువారం జెండాను ఆవిష్కరించి కార్యక్రమం ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బొగ్గు నాణ్యత వారోత్సవాల సందర్భంగా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి పై మన వంతు కృషి చేయాలని అన్నారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం సారథ్యంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి, రవాణా, అన్ని రంగాలలో కొత్త రికార్డులు సృష్టిస్తూ ముందుకు సాగుతున్నదని, అయితే ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని, విద్యుత్ సంస్థల పురోగతి మనం సరఫరా చేసే నాణ్యమైన బొగ్గు పైనే ఆధారపడి ఉన్నదనే విషయాన్ని మనం గ్రహించాలని అన్నారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి సింగరేణియుడు తనవంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడంలో సహకరించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సిఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ రవి, ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ ఆసిఫ్, క్వాలిటీ మేనేజర్ ప్రదీప్, సీనియర్ పి.ఓ శంకర్, జిఎం కార్యాలయం ఉన్నత అధికారులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేని పార్టీలు

### బీసీ సమాజ్ చాయ్ పై చర్చలో నరెడ్ల శ్రీనివాస్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13:

బీసీ రిజర్వేషన్లపై పార్టీలకు చిత్తశుద్ధి లేదని, బీసీలకు రిజర్వేషన్లు అమలు కావాలంటే అన్ని పార్టీలు పనిచేస్తేనే సాధ్యమవుతుందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో గురువారం చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో పెడితేనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని, లేని పక్షంలో బీసీ నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందని తెలిపారు. వివిధ కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, బీసీ భావజాలం నియోజకవర్గాలకు, మండలాలకు, గ్రామస్థాయికి విస్తరించినప్పుడే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని, మన ఓటు మనమే వేసుకొని, బీసీలు అత్యధిక మందిని చట్టసభలకు పంపేందుకు కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ నేతలు కర్రే లచ్చన్న, కరుణ శ్రీధర్, రంగు రాజేశం, కనుకుంట్ల మల్లన్న, కామిల్ల జయరావు, దుర్గం రాజేశం గౌడ్, బీసీ సమాజ్ నాయకులు వైద్య భాస్కర్, పొట్టాల మల్లేష్, ఏదునూరి రమేష్, మంచెర్ల సదానందం, వెన్నంపల్లి రవీందర్, నులిగొండ ప్రకాష్, చల్ల విజయ్ కుమార్, తాటిపాముల సమ్మయ్య, చంద్రగిరి శంకర్, దీటి సతీష్, నీరేటి రాజన్న, రాపోలు సంతోష్ లు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 13 అక్షర కలం ప్రతినిధి:-

ఫుట్బాల్ టోర్నమెంట్కు బయలుదేరిన అండర్ 17 ఇయర్స్ బాయ్స్ కు మందమర్రి పట్టణానికి చెందిన ఆర్.టి.ఎ ఏజెంట్, కాంగ్రెస్ నాయకులు బేర వేణుగోపాలరావు, జెర్సీలు క్రీడాకారులకు గురువారం దుస్తులు (టీ షర్ట్స్) అందజేశారు. ఈనెల 14, 15, 16 తేదీల్లో నల్లగొండ జిల్లాలో స్టేట్ లెవెల్ ఫుట్బాల్ టోర్నమెంటు కు వెళ్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి అండర్ 17 క్రీడాకారులకు తమవంతుగా ఏమైనా చెయ్యాలనే తపనను పిల్లలు బేరా నిర్మిత, బేర మేనిత లు తన తండ్రి బేరా వేణు కు వ్యక్తం చేయగా, తమ కోరిక మేరకు జెర్సీలు స్పాన్సర్ చేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ నైపుణ్యతను కనబరచి క్రీడల్లో రాణించి విజయం సాధించి జిల్లాకు కప్ ను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్, పీడీ లు రాజయ్య, రమేష్, కోచ్ గాలి పెల్లి సురేందర్ లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలిస్తామని విద్యార్థుల ప్రతిజ్ఞ



చిట్యాల : ( నవంబర్ 13 ) అక్షర కలం,

బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాల గురించి ప్రతి ప్రతి ఒక్కరికి విద్యార్థి దశలోనే అవగాహన కలిగి ఉండాలని వట్టిమర్తి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ యాదయ్య అన్నారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆశ్రిత సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు 100 రోజుల కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా గురువారం వట్టిమర్తి ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు బాల్య వివాహాలను నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో ఆశ్రిత సంస్థ కోఆర్డినేటర్ శోభారాణి, కార్యకర్త ధనమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు..

## బీడీ కార్మికుల పింఛన్ పెంచుతాం,అన్న హామీను వెంటనే అమలు చేయాలి.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి ,)

మరికల్ సమ్మద్ కారా?నా దగ్గర గురువారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) రాష్ట్ర నాయకులు పి.అరుణ్ కుమార్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేటప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ,కాంగ్రెస్ మేనిఫెస్టోలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది బీడీ కార్మికులందరికీ ఇప్పుడు ఇస్తున్న 2016/- రూపాయలు నుంచి 4000/- రూపాయలకి పెంచుతానని హామీ ఇచ్చి ఎన్నికలో గెలిచి ఇప్పటికి రెండు సంవత్సరాలు గడిచిన పెంచకపోవడం శోచనీయమన్నారు. పిఎఫ్ తో సంబంధం లేకుండా బీడీ చేసే ప్రతి వర్కర్కు పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మిక వర్గాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసగించారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం రావడం కోసం ప్రజల్ని , రైతుల్ని,నిరుద్యోగుల్ని , ఉద్యోగులను మోసగించినట్లే బీడీ కార్మికులకు నష్టం కలిగించారన్నారు. కనీస వేతనాల చట్టాన్ని పెరుగుతున్న ధరలు కనుగుణంగా సవరించాలని, పిఎఫ్ చట్టాన్ని ప్రతి బీడీ కార్మికునికి వర్తింపచేయాలని , పిఎఫ్ చేర్పులు ,రిటైర్మెంట్ బెనిఫిట్స్



పొందడం, చనిపోయిన వారికి పెన్షన్ పొందడం తదితర విషయాలపై పిఎఫ్ కార్మికులకు సరళంగా అందించే పద్ధతి తయారు చేయాలని డిమాండ్ చేశారు. పొగాకు నిషేధ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి బీడీ పరిశ్రమ దివాళి తీయడానికి కుట్రను రాష్ట్ర ప్రభుత్వ అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీడీ పింఛన్ పెంచని యెడల భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబేర,రామేశ్వరమ్మ, జానకమ్మ, రాబియా, రజియా, జాఫర్ బి, ప్యారి, మాస్మా , మంజుల,సాజిద, షాహిన్ , ఖాజా హుస్సేన్ , బలరాం తదితరులు పాల్గొన్నారు.

## కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలి

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తు గడువు పొడిగించాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13:

కుటుంబ సభ్యుల పాత కుల ధ్రువీకరణ పత్రాన్ని ప్రామాణికంగా చేసుకొని అర్జీదారులకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తు గడువును పొడిగించాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంసిపిఐయు ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కు, బెల్లంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ కృష్ణ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించగా, ఆ దరఖాస్తులకు కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా జత చేయాలనే నిబంధన విధించడంతో చాలామంది నిరుపేదలు, చదువు లేని వారు తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. గతంలో వారికి కుల, ఆదాయం ధృవీకరణ పత్రాలు లేకపోవడం వల్ల వారి కుటుంబ సభ్యులు కూతురు, కుమారులకు జారీచేసిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల నకలు వారి దరఖాస్తులో పొందుపరచినప్పటికీ అధికారులు లాయర్ అఫిడవిట్, గెజిటెడ్ అధికారుల






సంతకాలు కావాలని, లేకుంటే సర్టిఫికెట్లు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో చాలామంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనిని అదునుగా చేసుకొని దళారులు ప్రజల వద్ద నుండి డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. చాలామంది నిరుపేదలు డబ్బులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కుటుంబ సభ్యుల పాత కుల ధ్రువీకరణ పత్రాలను ప్రామాణికంగా చేసుకొని, కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, నాయకులు పోలోజు రామకృష్ణ, శ్రీనివాస్, సురేష్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధుల చిత్రపటానికి క్షీరాభిషేకం

చిట్యాల, (నవంబర్ 13) అక్షర కలం,



తమ ఊరి చెరువును వర్షం నీటి ద్వారా, కాలువల ద్వారా నిండడానికి సహకరించిన ముఖ్య నాయకుల చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ నాయకులు నాయకులు గురువారం క్షీరాభిషేకం చేశారు. చిట్యాల మండలం ఎలికట్ట గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలతో పాటు, పిల్లాయి పల్లి కాలువ ద్వారా నీటి ప్రవాహం రావడంతో గ్రామ చెరువు పూర్తిగా నిండి చెరువు జలకళను సంతరించుకోవడంతో గ్రామ ప్రజల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు కలిసి రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యుడు వేముల వీరేశం ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే చేపట్టిన పిల్లాయి పల్లి కాలువ పునరుద్ధరణ, చెరువుల నీటి నిల్వ సామర్థ్య పెంచడం వలన చెరువు పూర్తిగా నిండి గ్రామ పరిధిలోని సుమారు 100 ఎకరాల భూభాగంలో భూగర్భ జలస్థాయి పెరగడంతో పాటు, రైతులు రెండు నుంచి మూడు వ్యవసాయ సీజన్లలో సాగునీటి సమస్యలు లేకుండా పంటలు సాగు చేయగలరని తెలిపారు. చెరువులో చేపల పెంపకానికి, మత్స్యకారులకు జీవనోపాధి కల్పించవచ్చని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మిత్రునికి ఆర్థిక సాయం

వలిగొండ నవంబర్ 13 అక్షరకలం:మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ ఎల్లంకి రాజు,మాతృమూర్తి ఎల్లంకి అయిలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వలిగొండ ప్రెస్ క్లబ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ రాజును పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని కమిటి సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వలిగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెద్దిటి దామోదర్ రెడ్డి, కోశాధికారి రాపోలు పవన్ కుమార్,సలహాదారుడు కదిరేణి సురేష్,సుక్క గణేష్,వడ్డెమన్ సురేష్,తదితరులు పాల్గొన్నారు



# రైతంగా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వి కోటేశ్వరావు గారు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం కలెక్టరేట్ ముందు ప్రదర్శన ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బజ్జురి వెంకట్రామిరెడ్డి అధ్యక్షత వహించగా ధర్నాను ఉద్దేశించి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మదన్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఏం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగం కేంద్ర రాష్ట్ర రైతు వ్యతిరేక విధానాల మూలంగా తీవ్ర సంక్షోభంలోకి నెట్టి వేయబడిందని ఖమ్మం జిల్లాలో కూడా ఈ ఖరీఫ్ సీజన్లో వేలాది ఎకరాలలో రైతాంగం వరి పత్తి మిర్చి మొక్కజ పంటలను లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేయడం జరిగిందని ప్రకృతి వైపరీత్యాలు అతివృష్టి గత నెల చివరలో వచ్చిన భారీ ముందా తుఫాన్ మూలంగా వంటలు మొత్తం దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టానికి గురై రైతాంగం ఆత్మహత్యలకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడిందని జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రైతాంగ పరిస్థితిని తుఫాన్ సహాయక చర్యలను చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకొని వంటల నష్టపరిహారం





చెల్లించాలని తేమతో సంబంధం లేకుండా అన్ని రకాల పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని మధ్య దళారీల దోపిడీలను అరికట్టాలని అన్ని మండల కేంద్రాలలో సిసిఐ ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతాంగాన్ని గందరగోళానికి గురిచేసే కపాస్ యాప్ పద్ధతిని ఎత్తివేయాలని రైతాంగాన్ని ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల భవిష్యత్తులో రైతాంగాని అన్నివర గల ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ఏవో కి ఇవ్వటం జరిగిందిఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ ఎస్కే కాసిం సురేష్ సుదర్శన్ నాగయ్య మురళి టి అప్పారావు కే శ్రీనివాస్ రెడ్డి రామస్వామి వీరస్వామి ప్రజా సంఘాల రాష్ట్రనాయకులు రాష్ట్ర నాయకులు కోలా లక్ష్మీనారాయణ ఎస్ కే సుభాన్ గొర్రెపాటి రమేష్ పి మోహన్ రావు జి మస్తాన్. ఐ.వి. వివి రావు. ఉమామహేశ్వరరావుపి లక్ష్మక్క వై జానకి కల్పన కుర్ర శ్రీనివాస్ గురువయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఏకాగ్రతతో చదివి సమాజానికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13:

వైద్య కళాశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు ఏకాగ్రతతో చదివి సమాజానికి విలువలతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో 2025 సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు ఏకాగ్రతతో చదివి సమాజానికి మంచి వైద్య నైపుణ్యం, విలువలతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, వసతి గృహంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 31 నాటికి గుడిపేటలో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రాన్ని మెడికల్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, జిల్లాలోని లక్షెట్టిపేట, చెన్నూరు, బెల్లంపల్లి ప్రాంతాలలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రతిరోజు దాదాపు 500 మంది ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆసుపత్రులు, వైద్య కళాశాల ద్వారా సమీప జిల్లాల నుండే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల నుండి ప్రజలు మెరుగైన వైద్య సేవలు ఆశిస్తారని, తదనగుణంగా విద్యార్థులు విద్యలో నైపుణ్యం పొందాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, నర్సులు, సిబ్బందిని నియమించడం జరుగుతుందని, పీడియాట్రిషియన్, అనస్తీసియా, ఇతర వైద్య నిపుణులను తయారు చేసి ప్రజలకు సేవలు అందించడం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, నిరుపేదలకు వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2047 రైసింగ్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా దేశానికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు 2047 నాటికి పూర్తవుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం కృషి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13:

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంతో పాటు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఎంపిడిఓ మధుసూదన్ తో కలిసి సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి వివరాలను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్నట్లయితే సకాలంలో నిర్మాణ దశల వారీగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 15న కామారెడ్డిలో జరిగే బిసి సభను విజయవంతం చేయండి



అక్షర కలం,నారాయణపేట, నవంబర్ ,13,

నారాయణపేట జిల్లా కేంద్రంలో ని మరికల్ మండలం బీసీ, ఎస్సీ ,ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో వివిధ బిసి నాయకులను కలిసి ఈనెల 15వ తారీఖున జరగబోయే కామారెడ్డి బీసీ ఆక్రోశ సభకు అశోక్ గౌడ్,సీతారాం ముదిరాజ్, బాలరాజ్ ముదిరాజ్,అంజి ముదిరాజ్,గోవర్ధన్ గౌడ్, గోవర్ధన్ యాదవ్ ,లను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వీరేష్ బలిజ,జేఏసీ నాయకులు ఈశ్వర్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ గువ్వల శివరాజ్, జిల్లా నాయకులు మల్లికార్జున్, ధన్వాడ మండలం నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ప్లాట్లను కొనుగోలు చేయవద్దు..తహశీల్దార్ పి సతీష్ కుమార్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13:




జిల్లాలోని రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అసైన్డ్ భూముల్లో కొంతమంది అన్యక్రాంతంగా వెంచర్లు వేసి, ప్లాట్లు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రజలు అనుమతి లేని ప్లాట్లను కొనుగోలు చేసి, ఆర్థికంగా నష్టపోవద్దని మందమర్రి మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ సూచించారు. మందమర్రి మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అసైన్డ్ భూములను కొంత మంది అన్యాక్రాంతంగా వెంచర్లు చేస్తున్నారనీ పిర్యాదులు వస్తున్నాయని, వాటిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి కారుకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేని ప్లాట్లను కొనుగోలు చేయవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ భూములలో ఎవరైనా వెంచర్లు చేసి, ప్లాట్లుగా మార్చి, క్రయ విక్రయాలు జరిపితే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి...

**పాఠశాల లోనే మంచి స్నేహితులను ఎంచుకోవాలి..**

**క్రీడా పోటీలలో గెలుపు,ఓటములు కన్నా ప్రతిభ ముఖ్యం..**

**బహుమతులు ప్రధానం చేసిన పూర్వ విద్యార్థి డాక్టర్ చక్రపాణి....**

అక్షర కలం నాగార్జునసాగర్ః

విద్యార్థులు క్రీడలలో కష్టపడి ఇష్టపడి సాధన చేస్తే ఉన్నత స్థానాలకు చేరుతారు ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలో ఇష్టపడి కష్టపడి సాధన చేస్తే ఉన్నత స్థానాలకు చేరుతారని డాక్టర్ చక్రపాణి అన్నారు.గురువారం నాడు స్తానిక నాగార్జున సాగర్ బీసీ స్కూల్ మైదానంలో నల్లగొండ జిల్లా ఆర్.సి.ఓ.స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 అండర్ 19 ఉమ్మడి జిల్లా క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి , గ్లోబల్ హెల్త్ ఎంక్వయిరీ బిజినెస్ ఏసియా ,పసిఫిక్ మరియు జపాన్ రీజనల్ మేనేజర్ డాక్టర్ చక్రపాణి విజేతలకు బహుమతులను అందజేశారు .ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలలో నిత్యం సాధన చేయాలని అందుకు కావలసిన సూచనలను శిక్షణలను ఉపాధ్యాయుల నుంచి విద్యార్థులు తీసుకోవాలని అన్నారు .తాను చదువుకున్న పాఠశాలకు అతిథిగా వచ్చి బహుమతులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు .ఈ పాఠశాలకు వచ్చినప్పుడు తనకు గతంలో తాను ఆడిన ఆటలు గుర్తుకొస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం అండర్ 14 ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిన నాగార్జునసాగర్ విద్యార్థులకు , అండర్ 19 ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా నిలిచిన మునుగోడు పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు (సి.ఓ.ఈ.)ప్రిన్సిపల్ మధుసూదనా చారి , సాగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవి కుమార్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సాఫ్ట్వేర్ ఇంజనీర్ నితీష్ , ఆంజనేయులు , మహేష్ ,ఏటిపి సంతోష్ , డిప్యూటీ వార్డెన్ అజయ్ చంద్ర ఉపాధ్యాయులు అధ్యాపకులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ వాసి అత్యవసర వైద్య చికిత్సకు.. రూ.1.25 లక్షల ఎల్ఓసీ మంజూరు పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం: హృదయ సంబంధిత తీవ్ర వ్యాధితో బాధపడుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కు చెందిన మిరియాల శివరామకృష్ణ అత్యవసర వైద్య చికిత్స కోసం.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.1.25 లక్షల ఎల్ఓ సి పత్రం మంజూరు చేసింది. ఈ మేరకు.. గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఎంపీ రఘురాం రెడ్డి.. బాధితుడి తండ్రికి ఎల్ఓ సీ అందజేశారు. నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో జరిగే ఈ శస్త్ర చికిత్స విజయవంతమై.. పూర్తి ఆరోగ్యంతో.. కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించి.. అత్యవసర ఆపరేషన్ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎల్ఓసి మంజూరు చేయించిన ఎంపీ రఘురాం రెడ్డికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మందమర్రి/ చెన్నూరు నవంబర్ 13 అక్షర కలం ప్రతినిధి:-



మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని బురదగూడెం మదర్సా ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, ఆయన కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొక్కల గుట్టకు చెందిన ఒళ్లపు నరసయ్య వయసు 45, తన కుమారుడు ఒళ్లపు వెంకటేష్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై బొక్కల గుట్ట నుండి మందమర్రికి వస్తున్నారు. ఈ క్రమంలో బురదగూడెం మదర్సాసమీపంలో రాంగ్ రూట్‌లో, అతివేగంగా, అజాగ్రత్తగా వస్తున్న ఒక ట్రాలీ ఆటో ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఒళ్లపు నరసయ్య తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయన్ని అంబులెన్స్ లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి కుమారుడు వెంకటేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు, మృతుని ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు.మృతుని భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలి

### సి ఎస్ సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి
### సహజ మరణానికి ఐదు లక్షల ఇవ్వాలి
### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్

అక్షరకలం ప్రతినిధి నల్గొండ

భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, సిఎస్ సి హెల్త్ టెస్టులు ను రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె దేవేందర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి (సిఐటియు) చినపాక లక్ష్మీనారాయణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ లో అవుట రవీందర్ (సిఐటియు), దోటి వెంకన్న (ఏఐటియుసి), బి. నరసింహ (ఐఎఫ్ టీ యు) అధ్యక్ష వర్గంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా



హాజరైన వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్విత, పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. సిఎస్ సి హెల్త్ కేర్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు. అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 500 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించి తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 13 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు అపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. అందులో భాగంగా జరిగే ఈనెల 25న కలెక్టరేట్ వద్ద ధర్నా, డిసెంబర్ 5న చలో లేబర్ కమిషనర్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో నూనె రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఎండి. సలీం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, బి ఆర్ టి యు నాయకులు బోడ ఇస్తారి, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ జిల్లా నాయకులు గుండ నాగయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, ఎస్ సైదాచారీ, కె. ఎస్ రెడ్డి, జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు, యూనియన్ నాయకులు గుండె రవి, రేవెల్లి యాదయ్య, నరేందర్, బీసీ డబ్ల్యూ నాయకులు సాగర్ల మల్లయ్య, నాగరాజు, సతీష్, మన్యం శంకర్ కత్తులరవి,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

వీరివద్ద నుండి లక్ష ఇరవై వేల రూపాయల నగదు మరియు 36 లక్షల విలువ గల 3 కార్లు సీజ్

గతంలో వీరు 30కి పైగా నేరాలలో నిందితులు.

చింతపల్లి పోలీస్ స్టేషన్ నుంచి మీడియాకు వివరాలు వెల్లడించిన దేవరకొండ ఏఎస్పి మౌనిక ఐపీఎస్.



నల్లగొండ అక్షర కలం

గత కొంత కాలంగా జిల్లా లో మేకలు మరియు గొర్రెలు దొంగతనం జరుగుతున్న నేపద్యంలో గౌరవ జిల్లా గారు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఇట్టి దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులపై నిఘా ఉంచి పట్టుబడాలని ఆదేశించగా తేదీ 13-11-2025 తెల్లవారుజామున సుమారు 04.00 గంటల ప్రాంతంలో చింతపల్లి పోలీస్ వారు చింతపల్లి రోడ్ వద్ద వాహన తనిఖీ చేపడుతున్న సమయంలో వారిని చూసి ఒక స్కార్పియో కారు 5666 వాహనం వారి నుండి తప్పించుకొని పోవడానికి ప్రయత్నించగా వెంటనే చింతపల్లి పోలీస్ వారు అట్టి వాహనాన్ని పట్టుబడించి అందులో (03) మగవారు, (02) మహిళా ఉన్నారు. వారిని మా వద్ద ఉన్న ఫింగర్ ప్రింట్ స్కానర్ తో చెక్ చేయగా వారిపై గతంలో మేకల దొంగతనం కేసులు ఉన్నట్టు తేలింది. వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు 1) అమ్మలూరి విజయ ప్రసాద్ 2) దాసర్ల వినోద్ కుమార్ 3) గుంజ కార్తీక్ ఏ చిన్న 4) సంపంగి శారద 5) అమ్మలూరి నందిని ఏ బేబీ వీరి పైన గతంలో నల్గొండ రూరల్ పిఎస్, కనగల్, చండూర్, విజయపురి, నార్కట్పల్లి, నల్గొండ 2 టౌన్, మర్రిగూడ, దేవరకొండ, శాలిగౌరారం, నాంపల్లి, మునుగోడు, చింతపల్లి పిఎస్ లలో మేకల దొంగతనాల నేరాలలో నిందితులు. వీరు గతంలో జైలుకు వెళ్ళినా బైలు పై వచ్చిన ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి నేరాలు చేయాలనీ నిర్ణయించుకున్నారు. అనుకున్న ప్రకారంగా వీరికీ పరిచయం ఉన్న వారందరూ కలిసి గ్యాంగ్ లుగా ఏర్పడి ఎవరికీ అనుమానం రాకుండా ఖరీదైన కార్లలో వచ్చి పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి సమయాలలో ఖరీదైన కార్లలో వచ్చి మేకలను కార్లలో వేసుకొని మేకల దొంగతనాలకు పాల్పడుతుంటారు. పట్టుబడిన నేరస్థులు చెప్పిన వివరాల ప్రకారంగా చింతపల్లి, దేవరకొండ, గుడిపల్లి, కల్వకుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో మేకల దొంగతనాలకు పాల్పడినట్టు తెలిపారు. వీరు దొంగలించిన మేకలను సంతలలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసుకుంటారు. ఇట్టి నేరాలలో సంబంధించి నిందితుల నుండి లక్ష ఇరవై వేల రూపాయల నగదు మరియు 36 లక్షలు విలువచేసే మూడు ఖరీదైన కార్లను సీజ్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది.




## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇందిరమ్మ ఇల్లు.

పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి....



( అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)


నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని ఏలిగండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి లబ్ధిదారులకు ప్రోసిడింగ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్, సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో గురువారం నాడు ఎలిగండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నబీ సాబ్, మరియు సీనియర్ నాయకులు హనుమంతు, చిన్న బాలు, చాకలి చిన్న రాయుడు, నర్సింలు,సురేందర్ గౌడ్, రామ కృష్ణ రెడ్డి,టైసన్ రఘు,రమేష్ శ్రీను ఎర్రన్న, హనుమంతు, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బుద్ధవనం అద్భుత నిర్మాణం...

### గుజరాత్ ఎంపీ కేసరిదేవ్ సిన్హా.

అక్షర కలం నాగార్జున సాగర్ ః

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం అద్భుత నిర్మాణం అని గుజరాత్ బిజెపి పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు కేసరిదేవ్ సిన్హా ఝాల అన్నారు. బుధవారం రాత్రి నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించారు. అనంతరం మహాస్థూపం సమావేశం మందిరంలోని బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు.వీరికి బుద్ధవనం ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర బుద్ధవనం విశేషాలను, వివరాలను తెలియచేసి బుద్ధవనం కండువాలతో సన్మానం చేసి బుద్ధవనం బ్రోచర్లను అందజేశారు.బుద్ధవనం నిర్మాణంలో పాల్గొన్న వారి అందరిని ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశపు సంస్కృతితో పాటు చరిత్రలో ప్రాధాన్యత ఉన్న అంశాన్ని బుద్ధవనం ద్వారా పునర్ నిర్మించడం అభినందనీయమైన విషయమని అన్నారు. గౌతమ బుద్ధుని జీవితాన్ని కండ్లకు కట్టినట్లుగా బుద్ధ వనములో శిల్పాల ద్వారా చూపించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఆయనతోపాటు నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి యువమోర్చా నాయకులు శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



## విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి..అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

నేరాల నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు, దొంగతనాలు నియంత్రణలో







వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అవసరం లేకున్న అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతున్న అనుమానిత వ్యక్తులు, వాహనాలు తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తున్నారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా,పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే విస్తృత పర్యటన



అక్షర కలం /భద్రాచలం

గురువారం చర్ల మండలం లో పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు . పలు పోడు సమస్యల మీద, మరియు ఇందిరమ్మ ఇంటి సమస్యల మీద ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి పోడు సాగులో వున్నా గిరిజనలకు న్యాయం జరిగేలా చేస్తానని పై అధికారులతో మాట్లాడి ఈ సమస్యని ఒక కొలిక్కి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అప్పటివరకు ఎలాంటి తవ్వకాలు జరుపుకుండా తక్షణమే పోడు భూముల్లో ఉన్న జెసిబిలను వెనక్కి తిప్పి పంపారు.. మరియు బిఎస్ రామయ్య నగర్ లో ఇందిరమ్మ ఇల్లాలు కొట్టుకోవడానికి స్థలం ఫారెస్ట్ అధికారులుది అని ఇల్లులు కట్టకుండా అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యను పరిష్కరించరూ. ఇందిరమ్మ పట్ట వచ్చిన ప్రతి ఒక్కరు ఇల్లు కట్టుకోవాలని బిఎస్ రామయ్య నగర్ గ్రామ ప్రజలను కోరారు..



## జీవనోపాధి వస్తువులుమరియు సర్టిఫికెట్లు పంపిణీ ,,ఐటిడిఎ. పిఓ. బి. రాహుల్




అక్షర కలం/ భద్రాచలం

రోజున ఐటీడీఏ భద్రాచలం సభా ప్రాంగణంలో ఐటీడీఏ ప్రోగ్రాం అధికారి శ్రీ రాహుల్ ఐ.ఏ.ఎస్ ద్వారా ఐటిసి బంగారు భవిష్యత్తు ప్రోగ్రాం నిర్వహిస్తున్న బంధన్ స్వచ్ఛంద సంస్థ వారు అతి నిరుపేదలైన మహిళలకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్లు, కిరాణం వస్తువులు, బట్టలు తోపుడు బండ్లు, పిఓ గారి ద్వారా పంపిణీ చేయడమైనది అలాగే ప్రథమ స్వచ్ఛంద సంస్థ ద్వారా వృత్తి నైపుణ్యాలు అయిన బ్యూటీషన్, ఎలక్ట్రీషన్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయనైనది అలాగే బైఫ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టిన పశు సఖి అభివృద్ధి కార్యక్రమంపై ఇక్కడికి వచ్చిన మహిళ పశు సఖిలతో పిఓ మాట్లాడి వారు గొర్రెలకు, మేకలకు చేస్తున్న పని మరియు వారు లబ్ధి పొందుచున్న విధానాలపై తెలుసుకోవడమైనది ఇట్టి సమావేశంలో పిఓ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మహిళలు నిరుపేదలు ఐటిసి బంగారు భవిష్యత్తు ద్వారా చేపట్టుచున్న అన్ని కార్యక్రమాలను ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని చెప్పారు ఇట్టి కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో దేవిద్రాజు, డిడి జి. అశోక్ , జేడీఎం హరికృష్ణ , ఐటిసి పిఎస్పీడీ డిప్యూటీ జనరల్ మేనేజర్ చంగల్ రావు , ఐటిసి బంగారు భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ జయప్రకాష్ , బంధన్, ప్రథమ్, బైఫ్ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

## చర్ల కేంద్రం నుండి రాజమండ్రి కొత్త సర్వీస్ ప్రారంభించిన ఎం వి ఐ. యస్.వెంకట పుల్లయ్య

అక్షర కలం /భద్రాచలం

చర్ల నుంచి భద్రాచలానికి రోడ్డు చాలా అధ్యయంగా ఉంది ఇసుక లారీల వల్ల అనేక రకాలుగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి ఈరోజు కూడా ఆరు కొత్తగూడెం సమీపంలో ఒక యాక్సిడెంట్ జరగడం జరిగింది మరియు మొలకపాడు జంక్షన్ దుమ్ముగూడెం మండలంలో కూడా ఒక యాక్సిడెంట్ జరిగింది. కావున తగిన చర్యలు తీసుకొని అధికారులకి తెలియజేస్తూ ఇసుక లారీలను నియంత్రించి ఒక నెలరోజుల పాటు ఈ రోడ్డుని మరమ్మతులు చేపించి ప్రజలకి సౌకర్యాలు అందించాలని కొన్ని నెలల నుంచి వెంకటాపురం నుంచి భద్రాచల కేంద్రానికి రావాలంటే అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న వాస్తవం మనం అనేక సామాజిక మాధ్యమంలో చూస్తూనే ఉన్నాము ఈ యొక్క ఇసుక లారీల వల్ల మరియు రోడ్డు మరమ్మతులు చేసుకోకపోవడం వల్ల అధికారులు తగు చర్య తీసుకోకపోవడం వల్ల అంబులెన్సులకి గాని డెలివరీ కోసం వస్తున్న మహిళలు మరియు భద్రాచలం కేంద్రానికి హాస్పటల్ కి వస్తున్న అనేకమంది వృద్దులు కూడా ఇబ్బంది పడుతున్నారు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అక్షర కలం, ఆమనగల్లు :**

దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆమనగల్లు మండలం పోలేపల్లి గేటు సమీపంలో అభిషేక్ జన్నింగ్ మిల్లులో ప్రభుత్వ సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అకాల వర్షాలకు ఇప్పటికే రైతులు చాలా నష్టపోయారని వారికి ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులను సూచించారు. ప్రభుత్వం రూ. 8110 పత్తికి మద్దతు ధర కేటాయించినట్టు తెలిపారు. పత్తిలో తేమ ఉంటే ధర తగ్గే అవకాశం ఉంది కాబట్టి రైతులు పత్తి ఆరబెట్టి తేమ లేకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జగన్, నాయకులు రమణారెడ్డి, కృష్ణా నాయక్, మెకానిక్ బాబా,జిన్నింగ్ మిల్ యాజమాని కసిరెడ్డి అనంతరెడ్డి, సురేందర్ రెడ్డి,రామకృష్ణ,రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,జైపాల్ రెడ్డి, రైతులు,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అధిక లాభాలు చేకూర్చే ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేసేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షరకలం**





సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లాలోని పిఏసిఎస్ ,అధ్యక్షులు,కార్యదర్శులు ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగుపై సమావేశం నిర్వహించారు. భారత దేశం మలేషియా, ఇండోనేషియా, ఆగ్నేషియా దేశాల నుండి లక్ష కోట్లు ఖర్చుపెట్టి ఏడిబుల్ ఆయిల్ ను దిగుమతి చేసుకుంటున్నదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాలలోని భూములు ఆయిల్ ఫామ్ కు సానుకూలంగా ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వం 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా ఎంచుకొని ముందుకెళ్తుందని, జిల్లాలో ఇప్పటికే 5560 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరిగిందని, 2025-26 సంవత్సరానికి 3000 ఎకరాలు లక్ష్యంగా ఎంచుకోగా, 2011 ఎకరాలను గుర్తించి, 1139 ఎకరాలకు సబ్సిడీ మంజూరు చేయగా 696 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం పూర్తి అయినదని స్పష్టం చేశారు.వరిలాంటి సాంప్రదాయ పంటలనుండి అధిక లాభాలను చేకూర్చే ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకి ఎకరానికి .50,918 రూపాయలు సబ్సిడీ ద్వారా అందిస్తున్నదని ,ఒక్కసారి మొక్క నాటితే మూడు నుంచి నాలుగు సంవత్సరాల నుండే పంట దిగుబడి వస్తుందని, అలాగే అంతర పంటగా కూరగాయలు, పూలు , కంది,పెసర లాంటి పంటలు సాగు చేసి లాభాలు పొందవచ్చని తెలిపారు. తక్కువ శ్రమతో, తక్కువ నీటి వనరులతో,ఎక్కువ కాలం లాభాలు చేకూర్చే ఆయిల్ ఫామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటలకు తీసుకొని వెళ్లి అక్కడ రైతులకు సాగు కు అయ్యే ఖర్చు, శ్రమ,వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వ్యాపారం, ఉద్యోగ రీత్యా ఇతర ప్రాంతాలలో నివసించే వారికి స్వగ్రామంలో భూములు ఉంటే పామాయిల్ సాగు అనుకూలంగా ఉంటుందని ఆసక్తి ఉన్న అలాంటి వారిని గుర్తించి సాగు ఈ సంవత్సరం నుండి ప్రతి సహకార సొసైటీ పరిధి లో వెయ్యి ఎకరాల చొప్పున 47 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను అవగాహన పరచాలని సొసైటీ అధ్యక్షులకు,కార్యదర్శిలకు కలెక్టర్ సూచించారు. రైతులు పండించిన పంటను నిలువ చేసేందుకు స్థలం ఉన్న పిఏసిఎస్ లు నాబార్డ్ ద్వారా రుణాలు తీసుకొని గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించుకోని వాటిని అద్దె ప్రతిపాదికన లీజుకి ఇచ్చి రుణాలు చెల్లించుకోవాలని సూచించారు. తదుపరి హార్టికల్చర్ టెక్నికల్ అధికారి మహేష్ పి పి టి ద్వారా ఆయిల్ పామ్ సాగు కి సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సమావేశానికి జిల్లా సహకార అధికారి ప్రవీణ్, ఉద్యానవన అధికారి నాగయ్య, వ్యవసాయ అధికారి నివేదిత,నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ అంజయ్య, పిఏసిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు,అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

# క్రీడాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.





**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి,)**

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని, గ్రామీణ క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, యువజన క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ నియోజక వర్గంలోని ఊట్కూరు మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మినీ స్టేడియం కోసం గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి స్థానిక పోలీసు క్వాటర్స్ దగ్గర ఉన్న మూడెకరాల స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అక్కడే ఇంకా ఏదైనా అదనంగా స్థలం ఉంటే చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా అక్కడి స్థలం అన్యాక్రాంతం అవుతోందని బీజేపీ, బీజేవైఎం,ఏబీవీపీ కార్యకర్తలు మంత్రి దృష్టికి తీసుకురాగా అన్యాక్రాంతం కాకుండా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచంద్రనాయక్, తహాసిల్దార్ చింత రవి, ఎంపీడీవో కిషోర్ కుమార్, సర్వేయర్ జయ శంకర్, ఎంపీ ఓ శ్రీనివాసరావు, పిఆర్ ఏ. ఈ. అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.






**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి,)**

నిర్దేశించిన లక్ష్యాలను నెలాఖరు నాటికి సాధించాలని, ప్రతి మండలంలో లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్త్రీ నిధి రివ్యూ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో స్వయం సహాయక సంఘాలపై అప్పు నిలువ 74.5 కోట్లు ఉండగా 9 కోట్ల 76 లక్షలు బకాయిలు ఉన్నాయని నవంబర్ నెల చివరి వరకు బకాయి మొత్తం వసూలు చేసి జిల్లా రికవరీనీ 90 శాతానికి పెంచాలని ఏ పీఎం, సీసీ లను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 40 కోట్లు రుణాలు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 22.68 కోట్లు పంపిణీ చేశారనీ , మిగతా మొత్తాన్ని తొందరగా పూర్తి చేయాలన్నారు. లోన్ బీమా, ప్రమాద బీమా క్లైమ్ లను వారం రోజుల్లో పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, డి ఆర్ డి ఓ మొగులప్ప, స్త్రీ నిధి జోనల్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, డీ పీ వో సుధాకర్ రెడ్డి, స్త్రీ నిధి జిల్లా రీజినల్ మేనేజర్ తిరుపతయ్య, డిపిఎంలు, ఏ పీ ఎం లు, సీసీలు పాల్గొన్నారు.

# నీ వాహనం వేగంగా వెళ్తుంది... కానీ నీ జీవితం ఆగిపోతుంది "

**రోడ్డు ప్రమాదాల నివారణకై వినూత్న కార్యక్రమం**

**మొదలు పెట్టిన నల్లగొండ జిల్లా పోలీస్ ..**

**రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరి బాధ్యత**

**జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐపీయస్**

**నల్లగొండ అక్షర కలం**

రోడ్డు ప్రమాదాల నివారణకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ వినూత్న కార్యాక్రమం ద్వారా వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నారు. నేషనల్ హైవే 65, చిట్యాల మండలం వెలిమినేడు వద్ద "నీ వాహనం వేగంగా వెళ్తుంది.. కానీ నీ జీవితం ఆగిపోతుంది" అనే నినాదం ద్వారా యాక్సిడెంట్ కి గురైన కారును చూపుతూ హోర్డింగ్ ఏర్పాటు చేసి వాహనచోదకులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యస్పి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.వాహన చోదకులు అతివేగం తో ప్రయాణించడం, సీట్ బెల్టు పెట్టుకోవడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం మద్యం తాగి వాహనాలు నడపటం లాంటి అనేక తప్పిదాల వల్ల నిత్యం అనేక ప్రమాదాలకు గురై ఎంతో మంది క్షతగాత్రులు,మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. వాహన చోదకులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఇలాంటి హోర్డింగులు చూడడం వల్లన వేగ పరిమితి మించకుండా, సీట్ బెల్ట్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా ఉండుటకు అవగాహన కలిగి ఉంటారని తద్వారా ప్రమాదాలను



నివారించవచ్చునని అన్నారు.వాహన దారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ రోడ్డుపైన ఉన్నటువంటి సూచికలను గమనిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాలు జరుగుటకు గల కారణాలు తెలుసుకొని వెంటనే తగు నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ మధు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ఈనెల 22న నిపుణుల చే**

**అవగాహన శిక్షణ కార్యక్రమం**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**





సహజ వ్యవసాయం ద్వారా కల్తీలేని, ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, రైతులు ఈ పద్ధతిని అవలంబిస్తే నాణ్యతతో పంటలు పండుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. గురువారం ఆమె మునుగోడు నియోజకవర్గం లోని కిష్టాపురం గ్రామంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా యువ రైతు జక్కుల వెంకటేశ్ పండిస్తున్న సహజ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సహజ పంటలను ఏ విధంగా పండిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ పంటల వలన లాభాలు, పంటలు ఏ విధంగా ఉన్నాయి, ఈ పంటలు కావలసిన సహజ ఎరువులు వంటి వివరాలు అడిగారు. జీవామృతం జీవగణామృతం వాడతామని వెంకటేష్ చెప్పారు. సహజ వ్యవసాయం ద్వారా రైతుల ఉత్పత్తి వ్యయాలు తగ్గి, నాణ్యమైన పంటలు, పర్యావరణానికి హాని లేకుండా ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, జిల్లాలో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రైతులు ఈ పద్ధతిని అవలంబిస్తే భూసారాన్ని కాపాడుతూ ఆరోగ్యకరమైన పంటలను ఉత్పత్తి చేయగలుగుతారని అన్నారు. సహజ పద్ధతిలో సాగు చేయాలనుకున్న రైతులకు సాంకేతిక సాయం అందించాలని అధికారులకు సూచించారు. ఈనెల 22 న నల్లగొండ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉదయాదిత్య భవన్ లో సహజ వ్యవసాయంపై విజయరామ సహజ వ్యవసాయ నిపుణుల అవగాహనశిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఆర్డీవో శ్రీదేవి, ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి, ఏడి వేణుగోపాల్, పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం- 2025 వారోత్సవాలు





అక్షర కలం సూర్యాపేట

జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు 2 వ రోజు(నవంబర్ 13) జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం మరియు చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం ఘనంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం లోని సమావేశ మందిరం నందు జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు గారు నిర్వహిచటం జరిగినది ఈ సందర్భంగా జిల్లా హాస్పిటల్ నుండి ప్రత్యేక డాక్టర్ గారి ద్వారా వయో వృద్ధులకు వారికి ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించటం తో పాటు వయస్సు లో వారు ఆరోగ్య పరంగా తీసుకోవలసిన జాగ్రతల పై అవగాహన కల్పించారు మరియు బ్రహ్మ కుమ్మరిస్ సంస్థ నుండి హేమలత గారు శాంతి, ఆరోగ్యం తో పాటు మనస్సు స్వేచ్ఛ యుక్తం గా ఎలా జీవించాలి అని పూర్తి వివరణ తో వారు వయో వృద్ధుల కు అవగాహన కల్పించారు. జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు గారు మాట్లాడుతూ వృద్ధులు ఎవరికైనా ఏమైనా సమస్య లు ఉంటే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలనీ ఈ సందర్భంగా అన్నారు మరియు సీనియర్ సిటిజన్ యాక్ట్ పై అవగాహన కల్పించారు. ఈ యొక్క కార్యక్రమం లో వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ %ఛ% అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు , సభ్యులు, జి. విద్య సాగర్ , %ంఎ%.హమీద్ ఖాన్ ,గజ్జల కృష్ణా రెడ్డి,పురుషోత్తం,చంద్రిక ,హుస్సైనా, వినోద్ కుమార్,సిబ్బంది పాల్గొనారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం.. పేదల నేస్తం!

– మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- పాలేరు రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల

- రాబోయే రోజుల్లో రొయ్య పిల్లల పంపిణీకి మంత్రి భరోసా





అక్షర కలం/ పాలేరు:

కూసుమంచి : పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామ రిజర్వాయర్‌లో చేప పిల్లలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలుగా పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తోందని చెప్పారు. పేదల జీవనోపాధి కష్టాలపై దృష్టిపెట్టి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మత్స్యకార సోదరుల అభ్యర్థన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో పెద్దసైజు రొయ్య పిల్లలను రాబోయే 15 రోజుల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టుగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌లో ఇప్పటికే రెండు సార్లు చేప పిల్లల విడుదల చేసినట్లు గుర్తుచేశారు. ఆర్భాటాలకు కాకుండా, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తరువాత కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 90 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల 97 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తహసిల్దార్ రవికుమార్, ఎంపిడీఓ, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉట్కూర్ ఎస్‌బిఐ బ్యాంకులో నగదు అవకతవకల పై ఐదుగురు నిందితుల రిమాండ్: మక్తల్ సీఐ రామ్ లాల్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి.)

ఉట్కూర్ శాఖ ఎస్‌బిఐ బ్యాంకులో 2016 నుండి 2019 వరకు నకిలీ పట్టా పాస్ పుస్తకాలను సృష్టించి, బ్యాంకు అధికారులు మరియు మధ్యవర్తులు (బ్రోకర్లు) కలిసి 414 ఖాతాలలో సుమారు ?3.91 కోట్ల మేర అవకతవకలు జరిపినట్లు విచారణలో తేలింది.

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె మునుగోడు లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు పరిశీలించారు. 17 శాతం తేమతో, తాలు, తరుగు లేకుండా నాణ్యత ప్రమాణలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయొద్దని, వర్షం కూడా లేనందున తేమను పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. పిపిసి సెంటర్ లో రైతులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో ఏ ఇబ్బందులు లేవని చెప్పారు. పత్తి కొనుగోళ్ల పై ఆమె మాట్లాడుతూ రైతులు 12 శాతం వరకు తేమ వచ్చిన తర్వాత స్లాట్ బుక్ చేసుకోవాలని అప్పుడు పత్తి కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి పత్య నాయక్, ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ నరేష్, సెక్రెటరీ సుఖేందర్, తదితరులు, ఉన్నారు.

# సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.





(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)

నారాయణపేట జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో గల సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం ఆమె నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలో గల భాగ్య లక్ష్మి కాటన్ మిల్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన పత్తిని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న మౌలిక వసతి సదుపాయాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అమ్మకానికి తీసుకొచ్చిన పత్తిరైతుతో మాట్లాడి పత్తి ని మిల్ కు ఎలా తీసుకొచ్చారని ప్రశ్నించగా కపాస్ యాప్ ద్వారా స్లాట్ ను బుక్ చేసుకున్నానని, గురువారం స్లాట్ ఉండటంతో మిల్లుకు పత్తిని తీసుకుని వచ్చానని ఆ రైతు కలెక్టర్ కు తెలిపారు. రైతులకు ఇబ్బంది కాకుండా కొనుగోలు చేపట్టాలని, ప్రతి రోజు కొనుగోలు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేపట్టాలని యాజమాన్యానికి సూచించారు. అనంతరం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలోని కాంటాను, డంపింగ్ లను చూశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యాలయ కార్యదర్శి,సూపర్ వైజర్, సీ సీ ఐ అధికారులు పాల్గొన్నారు.

# రిక్కా బజార్ హై స్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




ఖమ్మం : శ్రీ, హెచ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్ గత మూడు సంవత్సరములుగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సాహిత్య , సాంస్కృతిక , శరీర సౌష్టవ , పోటీలను నిర్వహిస్తున్నారు . అందులో భాగంగా రిక్కా బజార్ హై స్కూల్ నందు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు విజేతలకు ప్రోత్సాహక బహుమతులు ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ కడవెండి వేణుగోపాల్ సౌజన్యంతో వారి చేతుల మీదుగా అందజేయడం జరిగినది . ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ కడవెండి వేణుగోపాల్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణం బాగుంటే సమస్తము బాగుంటుంది . కావున మన జీవిత ప్రయాణంలో పచ్చదనం పరిశుభ్రత కు ప్రాధాన్యతను ఇచ్చి మనం ముందుకు పోవాలని సూచించారు .




# కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలి

**కామ్రేడ్ సామినేని రామారావుకు హత్య చేసిన హంతకులను అరెస్టు చేయాలి సీపీఐఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మండల సీపీఐఎం కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు**





అక్షర కలం/ పాలేరు:

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం బింగి రమేష్ అధ్యక్షతన గురువారం ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ హాజరై ప్రసంగించారు కేంద్ర ప్రభుత్వం పార్టీ టూ పర్సెంట్ బీసీల రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించి అమలు చేయాలని మన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ చేయకపోవడం వల్ల గ్రామ పంచాయతీలకు నిధులు రాక గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయని గ్రామాల అభివృద్ధికి నిధులను మంజూరు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు అట్లాగే ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామంలో సిపిఎం మాజీ రాష్ట్ర సీనియర్ నాయకుడు సామినేని రామారావుని హత్య చేసిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని శిక్షపడేలా చూడాలని,ఇంతవరకు అరెస్టు చేయకపోవడం దారుణమని వెంటనే ఒక కేసును శోధించి దుండగులను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అట్లాగే అధిక వర్షాలకు దిగుబడి రాక రైతులు నష్టపోయారని నష్టపోయిన రైతులను వ్యవసాయ అధికారులు పంటను అంచనా వేసి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన నిర్వహిస్తున్న ఫలితం కనపడలేదని ఐటిఐ కళాశాల నూతన బస్టాండ్ సెంట్రల్ లైటింగ్ షాపింగ్ కాంప్లెక్స్ తదితర విషయాలపై సిపిఎం పోరాడుతుందని వాటి పరిష్కారం కోసం అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మండల సీపీఎం సీనియర్ నాయకులు అంగిరేకుల నరసయ్య దాసరి మహేందర్ తుళ్లూరు నాగేశ్వరరావు కొత్తపల్లి వెంకన్న పద్మనాభుల సుధాకర్ రావు వెగ్గినాటి మంగతాయి వశపొంగు వీరన్న పప్పుల ప్రసాద్ దిండు మంగపతి కోట ఉపేందర్ రెడ్డి కొల్లిచలం స్వామి బండారి సైదులు బింగి రమేష్ ఎస్ కే ఇమామ్ భి.రాజేష్ రాథోడ్ సోమనబోయిన అంజి పోలేపొంగు ముత్తయ్య నేరుసుల వెంకటేష్ కొమ్ము నాగేశ్వరరావు రాయిండ్ల సుందర్ గోపూజ రవి సిద్దుల వెంకన్న సతీష్ నాగేష్ పంచత్రి దాస్ మండల సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూర్ పీ హెచ్ సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)

ఊట్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో 24 గంటల పాటు ఎవరెవరు విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలు, స్టాఫ్, మందుల సరఫరా తదితర విషయాలపై ఆరా తీశారు. సెప్టెంబర్ లో 9, గత నెలలో 6 ప్రసవాలు జరిగాయని వైద్య సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఆస్పత్రి పరిధిలో ఉన్న సబ్ సెంటర్లు ఎన్ని ఉన్నాయని, టీబీ పరీక్షల నిర్వహణ ఎలా ఉందని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రసవాల గదికి తలుపు లేకపోవడం గమనించిన కలెక్టర్ వైద్య సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని చూసుకోవాలని, అజాగ్రత్త, అలసత్వం వద్దని సున్నితంగా హెచ్చరించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న పాత పీ హెచ్ సీ భవనాన్ని చూసిన కలెక్టర్ భవన నాణ్యత ను ఆర్ అండ్ బి, పంచాయత్ అధికారులతో ధ్రువీకరింపజేసి ఆ భవనాన్ని కూల్చి వేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచంద్రనాయక్, తహాసిల్దార్ చింత రవి, ఎంపీడీవో కిషోర్ కుమార్, ఎంపీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955